302409

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

రాజా స్నో
అందమైన తేజస్సు నిచ్చును

# ఆంధ్రపత్రిక

కె.వీ.ఆర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

Regd. No. H: 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 160

విజయవాడ, శుక్రవారం 9-9-1966 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 10 పైసలు

# ఎన్నికల సంఘంలో 11వ స్థానం ఉపఎన్నిక

## పరిశీలకుడుగా మణియెన్

## కాంగ్రెస్ అధ్యక్షులు నిర్ణయం

### ఢిల్లీ చర్చలపై సహచరులకు ముఖ్యమంత్రి వివరణ:

### వి. బి. రాజు సభ్యత్వంపై అభ్యంతరాలు నిరాధారమని స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక విలేకరి) హైదరాబాద్, సెప్టెంబరు 8 :

సెప్టెంబరు 29 వ తేదీన ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలోని 11 వ స్థానానికి జరిగే ఎన్నిక పర్యవేక్షకుడుగా అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మణియెన్‌ను పంపడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నిర్ణయించారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ఆనంద విలాసంలో జరిగిన అంతరంగికుల సమావేశంలో మాట్లాడుతూ, ఆంధ్ర కాంగ్రెసు వివాదాల విషయంలో ఢిల్లీలో జరిగిన సంగతులను స్థూలంగా చెప్పారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా కాంగ్రెసు వాదులంతా కూడా గెలుపును సాధించాలంటే ప్రదేశ్ కాంగ్రెసును ప్రభుత్వాన్ని హృదయ పూర్వకంగా బలపరచాలని, ధైర్యంతో శిక్షణతో మెలగాలనీ, ఉద్బోధించారు. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సభ్యత్వానికి శ్రీ వి. బి. రాజు అర్హతను గురించి ప్రత్యర్థివర్గం లేవదీసిన అభ్యంతరాలు నిరాధారమైనవనీ, ఇటువంటి సందర్భాలు ఇతర రాష్ట్రాలలో కూడా ఉన్నవనీ, అందువల్ల ఎన్నికలసంఘంలోఆయన స్థానానికి చలనంలేదని తానుగాడంగావిశ్వసిస్తున్నట్లు చెప్పినట్లు తెలుస్తోంది. పోతే శ్రీమతి రుక్మిణమ్మ ఎన్నికల సంఘంలో సభ్యురాలుగా ఎన్నికైననాడు ఆమె కో ఆప్ట్ సభ్యురాలు మాత్రమేననీ, ఆమె ఎన్నికైనట్టు చెప్పబడుతున్నా దానితో ప్రదేశ్ కాంగ్రెసుకు రికార్డుల రీత్యా ఎటువంటి సంబంధం లేదనీ అనంతపురం బిల్లో ఎన్నికోద్యోగి, రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికోద్యోగి మాత్రం ఆమె, శ్రీ ఎస్. చిదంబరరెడ్డి స్థానే ఉప ఎన్నికలలో ఎన్నికైనట్టు వ్రాసుకున్నారని కూడా చెప్పినట్లు తెలుస్తోంది.

ఈ సంగతి కాంగ్రెసు అధ్యక్షులు పరిశీలించి, ఆమె సభ్యత్వాన్ని కొట్టివేసినా, ఆశ్చర్య పడవలసిన అవసరం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నట్లు తెలుస్తున్నది.

ఇక పీ. సీ. సీ. సభ్యుల జాబితాలో పాత్రమనుగా చూస్తే, ప్రత్యర్థి వర్గం తెల్పిన అభ్యంతరాలు పరిశీలనకు నిలవ జాలవని కూడా ముఖ్యమంత్రి అన్నట్లు తెలుస్తున్నది.

11వ స్థానం ఎన్నికను పీ. సీ. సీ.సభ్యులు నిర్ణయం కావాలని, ఈ 28వ తేదీ అభ్యర్థి పత్రాల స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ జరుగుతుందని, 29వ తేదీన ఎన్నిక జరిగి పోతుందని కూడా చెప్పారు.

పీ. సీ. సీ. సభ్యులను గురించి, ప్రత్యర్థి వర్గం తెల్పిన అభ్యంతరాలు కీడించి మేలెంచితే

(మిగతా 2 వ పేజీలో)

### రాజాజీకి అస్వస్థత

మద్రాసు, సెప్టెంబరు 8 : స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారికి గత వారం రోజులుగా జ్వరం వస్తున్నది. ఆయన మంచంమీదనుంచి లేవడం లేదు. సాయంత్రం వేళల ఆయనకు జ్వరం హెచ్చుగా వస్తున్నట్లు తెలుస్తున్నది. ఆందోళన చెందదగిన అవసరంలేదని డాక్టర్లు చెప్పారు.

—:o:—

### సేన్ మంత్రివర్గంపై విశ్వాసరాహిత్యతీర్మానం

కలకత్తా, సెప్టెంబరు 8 : శ్రీ పి. సి. సేన్ మంత్రివర్గంపై వచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని నేడు పశ్చిమబెంగాల్ శాసనమండలి, మూజువాణి వోటుద్వారా త్రోసివుచ్చింది.

# 12 మంది ఒరిస్సా మంత్రుల రాజీనామా

### పోర్టుఫోలియోలు మార్పుచేస్తూ

### ముఖ్యమంత్రి తీసుకొన్న చర్యకు నిరసన

భువనేశ్వర్, సెప్టెంబర్ 8 :

ఒరిస్సా మంత్రివర్గంలోని 13 మంది మంత్రులలో 12 మంది నేడు మూకుమ్మడిగా తమ రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠీకి అందజేసినట్టు తెలియవచ్చింది.

గత శనివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠీ మంత్రుల పోర్టుఫోలియోలు మార్పు చేసినందున వీరు రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది.

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజు పట్నాయక్ నేటి సాయంత్రం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, నేటి ఉదయం తనను కలుసుకొన్న కొందరుమంత్రులు శ్రీ త్రిపాఠీ పోర్టుఫోలియోలో మార్పులు చేయడంపట్ల ఆసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. మంత్రివర్గం నుంచి రాజీనామా చేయాలన్న

(మిగతా 3 వ పేజీలో)

ఆహార కల్తీనిరోధ చట్టంపట్ల నిరసన

# రాష్ట్రవ్యాప్తంగా కిరాణా వర్తకుల హర్తాళ్

### ఇతర వ్యాపార సంస్థలు, కొన్ని చోట్ల కాఫీ, హోటళ్లకూడా మూసివేత

విజయవాడ, సెప్టెంబర్ 8 :

ఆంధ్రప్రదేశ్ కిరాణా వర్తక మహాసభ ఆదేశానుసారం ఈరోజు రాష్ట్రంలో కిరాణాదుకాణాలన్నీ మూసివేయబడ్డాయి.

విజయవాడ వాణిజ్యమండలి ఆదేశానుసారం పట్టణంలో వర్తక సంఘాలన్నీ యీ రోజు తమ షాపులను మూసివేశారు.

అయితే బియ్యం వర్తకులు, కాఫీ, భోజన హోటళ్లు మాత్రం యీ రోజు తమ షాపులను తెరిచే ఉంచారు.

పట్టణంలో రెండు రోజుల పాటు అనగా యీ రోజు, రేపు జరిగే హర్తాళ్‌లో బియ్యం వర్తకులు కాఫీ, భోజనహోటలు యజమానులు రేపు ఒక్కరోజు మాత్రమే పాల్గొనటానికి నిర్ణయించుకున్నారు. గత రాత్రి వారి కార్యవర్గ సమావేశాలు జరుపుకొని యీ నిర్ణయం తీసుకున్నారు. రేపు జరిగే పూర్తిగాంధులో కూడా వారు పాల్గొంటారట. రెండు రోజులు మూసివేస్తే ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో తామీ ఒక్క రోజు హర్తాల్ నిర్ణయం తీసుకున్నామని ఆ సంఘాల ప్రతినిధులు ఆంధ్ర పత్రిక ప్రతినిధితో చెప్పారు.

బియ్యం వర్తకులు ముఖ్యంగా యీరోజు తమ వద్దకు వచ్చు వినియోగదారుల కందరకు తమ నిర్ణయం తెలిపి రేపటికి రావాలని

(మిగతా 4 వ పేజీలో)

### గోదావరి వరద ఉధృతం: కోనసీమ ప్రజల ఆందోళన

అమలాపురం, సెప్టెంబర్ 8: ధవళేశ్వరం ఆనకట్టమీద గోదావరి నీటిమట్టం పరిస్థితి దుస్సర అడుగులు పున్నదన్నవార్త స్థానిక అధికారులకు కోనసీమ ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నది. గట్టులకు ఎక్కడా గండ్లు పడలేదనీ, రెవిన్యూ, పీ. డబ్ల్యు. డి. అధికారులు కాపలా కాస్తున్నారనీ తెలుస్తున్నది.

ఆరవతేదీనుండి కోనసీమకు ఫెర్రీ సర్వీసు పూర్తిగా నిలిపివేయబడింది. ఉత్తరాలబంగీలు లోప్రక్కలకుమీదుగా వస్తున్నాయి.

ఇరవల్లి, ఇందుపల్లి, సాకుర్రు, లొండ వరం, గున్నేపల్లి, గన్నవరం, మండెపులంక, నాగుల్లంక, తాటిపాక, ఎమగుపల్లి, ఇమ్మడి వారిలంక, సెట్టిలంక, ముత్తవారిలంక, గాలి సెట్టివారిలంక, దొడ్డవరం, ఉప్పనపల్లి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నట్లు తెలుస్తున్నది.

అమలాపురం, అంబాజీపేట మెయిన్ రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నది. రెవిన్యూ అధికారులు తక్షణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

# నారాయణప్పయే ఎన్నిక కార్యక్రమం నిర్వహిస్తారు

### పిడతల రంగారెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 8 :

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘంలోని 11 వ స్థానానికి ఈ నెల 29 వ తేదీన జరిగే ఎన్నికకు, ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికోద్యోగి శ్రీ సందా నారాయణప్ప గారే నిర్వహించగలరని, మాజీ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు ఢిల్లీ నుంచి యిక్కడికి తిరిగివచ్చిన వెంటనే పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

ఎన్నిక కార్యక్రమం అంటే అభ్యర్థి పత్రాల స్వీకరణకు గడువు నిర్ణయం, వాటి ఉపసంహరణ వగైరాలకు వ్యవధుల నిర్ణయం ఎన్నిక జరిగే గంటల నిర్ణయం అని ఆయన వివరించారు.

అఖిలభారత కాంగ్రెస్‌నుంచి వచ్చే ప్రతినిధి ఏమి చేస్తారు అని ప్రశ్నించగా ఆయన కేవలం పరిశీలకుడుగా మాత్రమే వ్యవహరిస్తారని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఆహారమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి భవనములో శ్రీ పిడతల రంగారెడ్డితో పాటు ఢిల్లీనుంచి తిరిగివచ్చిన శ్రీ జలగం వెంగళరావు కూడా ఈ పత్రికాప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శాసన సభ్యులు శ్రీయుతులు పీ. రామచంద్రారెడ్డి, ఆనెం సంజీవరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. రాజగోపాలరావు ప్రభృతులుకూడా ఈ సమావేశానికి హాజరైనారు.

ఎన్నిక తేదీని కాంగ్రెస్‌అధ్యక్షుడు తమతో కూడా సంప్రదించిన పిమ్మటనే నిర్ణయించారనీ, ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ రంగారెడ్డి చెప్పారు.

మద్రాసులో తాము కాంగ్రెస్ అధ్యక్షునికి అందజేసిన నివేదికలో పేర్కొన్నట్లుగా రాజీ సాధనకు కాంగ్రెసు అధ్యక్షులు ఇంకా ప్రయత్నిస్తూ ఉన్నారనీ, ఆ సంగతి, ఆయన ఢిల్లీలో పత్రికా విలేకరులకు చెప్పివున్నారనీ కూడా ఆయన అన్నారు.

రాజీ ప్రయత్నాలు సఫలమైతే పీ.సీ.సీ. సభ్యులజాబితాకు, మీరు తెచ్చిన అభ్యంతరాలు ఉపసంహరించుకొనగలరా అని ఒక విలేఖరి

(మిగతా 2 వ పేజీలో)

చక్కని చూపుకు మా లాంపు

స్పష్టము, ప్రకాశము, నిలకడగల వెలుగునకు బెంగాల్ లాంపులకంటె మంచివి వేరే లేవు. మా లాంపులన్నీ, మీరు వెచ్చించేడబ్బుకు ప్రతిఫలంగా ఎక్కువ కాలం పని చేసేట్లు తయారు చేయబడినవి.

కేవ ఉత్పత్తుల్లోకి మేలైన

బెంగాల్

ఎల్లప్పుడు వాడండి

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు :

మెసర్స్ జి. ఎ. ఈరకురాం అండ్ కంపెనీ,

"బెంగాల్ హౌస్", నిలోఫర్ హాస్పిటల్‌రోడ్, లక్డీకాపూల్, హైదరాబాద్—4.

శ్రీ జైహింద్ టాకీస్ ... విజయవాడ * శ్రీనివాస్ ... నెల్లూరు * వెంకటనాగదేవి పిక్చర్ ప్యాలెస్ ... రాజమండ్రి

హెడన్సా
HADENSA
మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరకును

ఏజెంట్లు కావలెను

ధరలు రు. 175 నుండి రు. 300వరకున్ను మరియు కమిషన్‌పై శ్రేష్టమైనవగు అలంకరణసామగ్రులు మరియు పౌంటెన్‌కలాలు నిరాటంకంగా విక్రయించుటకై ఏజెంట్లు కావలెను. మధ్యవర్తులు, శాంపిలుపెట్టుటకు వ్రాయండి. తరితంగా పంపెదము. Capital Traders (APT) PostBox 1477; Delhi-6.

మి షి న రీ

10"X15" పరిమాణము, 6 రబ్బరు రోలర్లు, 3 కైదర్స్లడబుల్ ఇంకింగ్‌పద్ధతి స్టీల్ ఫ్రేమ్ ఆర్మ్స్‌వగైరా వగైరాలతో క్షియన్ ప్లాటెన్ ప్రింటింగు ప్రెస్సులు తక్కువధరకు సిద్ధముగా లభింపగలవు. వివరములకువ్రాయండి. M/S. Indo Europa Trading Co., Kubera Buildings 21. Sunkurama Chetty Street Madras-1. (ఫోన్:24467)

ట్రేయినింగ్

రు.120 నుండి రు. 220 జీతములు గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లుగను, P.U.C; H.S.C; S.S.L.C. and Matric Passed or Failed (Boys&Girls)కు శిక్షణ యివ్వబడును. రు. 1 ఎం.ఒ. పంపినప్రాస్పెక్టస్& అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును. Principal, B.T.& T.T. College, Brodipet, Guntur-2. (Regd.ByGovt.)

ది కరీంనగర్ కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
కరీంనగర్ : : ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు

కరీం నగర్ జిల్లా, అంతర్గాం (రామగుండం సమీపం) నందు స్పిన్నింగ్ మిల్లుకు భవనములు కట్టుటకై, ఇండియా (ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఇండియన్ రైల్వే లేక మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసులందు రిజిస్టరు చేయించుకొని,ఇటువంటి పనులు చేయుటలో అనుభవముగల ప్రఖ్యాత కంట్రాక్టర్లనుండి ది కరీంనగర్ కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, మేనేజింగ్‌డైరెక్టరువారుసీలువేసినటెండర్లును కోరుచున్నారు. టెండరు పత్రములు(వీనిని ఇతరులకు మార్చకూడదు) పొందుటకు ఈ క్రింద తెలుపబడిన మొత్తమును రొఖముగా లేక మనియార్డరుగా చెల్లించి, కరీంనగర్ కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, కరీంనగర్, మేనేజింగ్ డైరెక్టర్‌నుండి పొందవచ్చును. ఈ సొమ్ము యే స్థితిలో కూడా తిరుగు జమరాదు.

1. పని పేరు : కరీం నగర్ జిల్లా, అంతర్గాం(రామగుండం సమీపం)నందు కరీంనగర్ కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ భవనములు కట్టుట.
2. కంట్రాక్టు మొత్తం: రు. 7,23,652
3. టెండరు ఫారములకు దరఖాస్తు అందుకొను ఆఖరు తేది : 20-9-66.
4. టెండరుడాక్యుమెంట్ల వెలరు.40-80
5. ధరావత్తు మొత్తం: రు. 18,092/—
6. కంట్రాక్టు ఫారము : L. S.
7. పని పూర్తి కావలసిన కాలం: 8 నెలలు.

గమనిక :

(1) తేది 22-9-66 నుండి 5-10-66 తేదీవరకు పనివేళలు లన్నింటిలో, పనివేళలలో టెండరు డాకుమెంట్లు అమ్మకమునకు లభించును.

(2) టెండర్లు 6-10-66తేదీ సా. 3 గంటలవరకు అందుకొనబడి, అదే దినము సా. 3-30 గంటలకు తెరువబడును.

(3) టెండరులో చూపబడిన భారీ యెత్తు పనికై కంట్రాక్టర్లపద్ధ తప్పకుండా అవసరమైన నిర్మాణ పరికరములు - ప్యాన్ మిక్సర్లు, కాంక్రీట్ మిక్సర్లు, సిన్ & ప్యాన్ స్క్రేపు వైబ్రేటర్లు వగైరాలు కలిగివుండవలెను. ఇట్టి పరికరములు కలిగియున్న టెండరర్లు మాత్రమే టెండరు పెట్టవలెను.

(4) ఈ పనులన్నియు 56 లగ్గు ఎం. డి. ఎస్. ఎస్. మరియు 1961పునర్ముద్రిత ఎడిషన్ నిబంధనల ప్రకారము నడువవలెను.

(5) టెండరు నోటీసులో తెలుపబడిన ధరావత్తు డబ్బును, బ్యాంకు డ్రాఫ్ట్ రూపములో మేనేజింగ్ డైరెక్టర్, ది కరీంనగర్ కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ వారి పేరున పంపవలెను.

మేనేజింగ్ డైరెక్టర్

కీ. శే వీరుభొట్ల శివరామకృష్ణ ప్రాప్త. శ్రీ విష్ణు అండ్ కంపెనీ,
బిసెంటు రోడ్డు, విజయవాడ-2.
ప్రెసిడెంటు: విజయవాడ మాస్టర్సుప్రింటర్స్ అసోసియేషన్; కౌన్సిల్ మెంబరు: ఆల్ ఇండియాఫెడరేషన్ ఆఫ్ మాస్టర్సుప్రింటర్సు
జననం : 1904
మరణం: 5-9-1966 సా 4 గం.లు.
వారాత్మకులు శాంతి కులంతకై వారి కుమారుడు సీతారామశాస్త్రి, కుటుంబ సభ్యులు
వీరుభొట్ల సీతారామశాస్త్రి

## మునిఆర్డరు ద్వారా పింఛను చెల్లింపు
### రాష్ట్రప్రభుత్వ పరిశీలన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 6 : పింఛనును మనీఆర్డరుద్వారా బట్వాడా చేసేవిషయం, రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తోంది.

ప్రభుత్వం ఆ విషయం సూత్రప్రాయంగా ఆమోదించిందని నేడు అధికార ప్రతినిధి ఒకరు విలేకరులకు తెలియజేశారు.

1962 కుపూర్వం కేసులకు సంబంధించి మొత్తం చేయు కేసులలోపు 640 స్థానాలలో పింఛను చెల్లించటం పూర్తి అయినట్టు అధికార ప్రతినిధి తెలిపారు.

అన్నిజిల్లాలలోను, పాలకేంద్రాలు అన్నిటికీ వెళికి తెచ్చుటకు ఒక సూపరింటెండెంటు, ఇరువురు క్లర్కులతో ఏర్పడిన పర్యటన బృందంవారు ఇప్పటి వరకు 200 కేసులలో అన్ని విధాలను ప్రాగుచేయుటం జరిగింది.

—:o:—

## వెర్వోర్డ్ హత్యపై విల్సన్ సంతాపం

లండన్, సెప్టెంబర్ 6—దక్షిణాఫ్రికా ప్రధాని వెర్వోర్డ్ హత్య పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ బ్రిటిష్ ప్రధాని విల్సన్ దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి సందేశం పంపారు.

వెర్వోర్డ్ హత్య పట్ల సింగపూరు ప్రధాని శ్రీ లీ ఇచ్చిన సంతాపం తెలుపుతూ రాజకీయ సమస్యలు పరిష్కరించే మార్గం ఇది కాదనీ, అయితే ఒక దేశాన్ని ఆ విధంగా పరిపాలిస్తే ఇట్టి దుర్ఘటనలే సంభవిస్తాయని అన్నారు.

ఉగాండా అధ్యక్షుడు ఒక ప్రకటనచేస్తూ ఈ హత్య పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

ప్రధాని వెర్వోర్డ్ హత్య వార్త వ్యాపించటంతోనే దక్షిణాఫ్రికాలో కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోయాయి. అన్ని సినిమా హాళ్లు మూసివేశారు. పత్రికలు ప్రత్యేక సంచికలు ప్రచురించాయి. విశ్వవిద్యాలయ కార్యక్రమాలు రద్దయినవి.

స్వర్గీయ వెర్వోర్డ్‌ను హత్య చేసిన వ్యక్తి పేరు డిమాట్రియో పెసెండస్ అని తెలుస్తున్నది. ప్రభుత్వం నల్లవారిపై ఎక్కువ భర్చుపెట్టి తెల్లవారి పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నదని అతడు పలుమార్లు ఆరోపణ చేశాడ ట.

Account Test (Andhra Pradesh) for: Executive Officers, Subordinate Officers Parts: I, II, P. W. D. Headmasters., Deputy Inspectors Test. Zilla Parishad Account Test, Postal tuition offered. Prospectus free. Apply to:—Account Test Institute. Egmore; Madras-8.

పాలసీ పోయినది

నా తాలూకు లైఫ్ ఇన్సూరెన్స్ పట్టా పోయినది. పాలసీ నెం. 125078 ఎవరికైనా దొరికినచో తగిన బహుమతి ఇవ్వగలదాను. ఇట్లు : జోగి వెంకటరమణమ్మ. నా అడ్రసు : జోగి వెంకటరమణమ్మ, భర్త వెంకయ్య, చిరు ముత్తేని (పి. ఒ.), దిని తాలూకా, కృష్ణా జిల్లా.

ఏజంట్లు కావలయును

ఈ క్రింద ఉళ్ళలో మరియు ఈ దినపత్రిక చెల్లింపువారు, ఈ మరియు భారతదేశాన్ని ఎంచుకు లాభకరతపై వి కలంచుకోవటకు సబ్‌సెంటెండరు కావలెను.

| ఊరు: | | జిల్లా: |
|---|---|---|
| రాజమహేంద్రవరం | — | తూర్పు గోదావరి |
| గుమ్మిళ్లదొడ్డి | — | " |
| గంగావరం | — | " |

మేనేజరు: ఆంధ్రపత్రిక

శ్రీకాకుళం మునిసిపాలటి
టెండరు నోటీసు

ఈ దిగువ సూచించిన చేపల బట్టలు సప్లయి చేయుటకు 21—9—66 తేదీ సాయంకాలము 4 గంటలవరకు మున్సిపల్ కార్యదర్శి వారికి సీలువేసిన టెండర్లు పుచ్చుకొనబడును. సదరు టెండరు యొక్క షరతులు మొదలగునవి మున్సిపల్ ఇంజనీరుగారి వద్ద నెట్టు 1 కి 1 రూపాయి మనియార్డరు ద్వారాగాని మున్సిపల్ ఆఫీసు క్లెరికల్ చెలానా చెల్లించి పొందవచ్చును. టెండరుతోపాటు శాంపిలు చీరలు,జాకెట్లుగుడ్డ జతపర్చవలెను.

1. చేనేత చీరలు (చీరలు సొసైటీచే తయారుచేయబడినవి) పక్కా రంగు గలవి. (40 Count 45' Width and 7 yds length) 126 నెంబర్లు.

2. చేనేత జాకెట్ గుడ్డ పక్కా రంగు గలది. (45" Width 40 Count)101 నెంబర్లు.

దిపాటిట్టు కట్టవలసిన మొత్తం రు 125/—

సెక్రటరీ&స్పెషల్ ఆఫీసరు.

## "ప్రజలను సంతృప్తిపరచే విధంగా రోడ్డురవాణా సంస్థ కృషి చేయాలి"
### ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అభిభాషణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 8:

ప్రజలకు సంతృప్తికరంగాను, వారు ఆశించిన మేరకు సేవచేయడానికి రోడ్డురవాణాసంస్థ శక్తివంచన లేకుండా కృషి చేయాలని, లాభార్జనమీకూడా దృష్టిలో ఉంచుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న కోరారు.

విధానాలను రూపొందించే సందర్భంలో మీరిహా దైనందిన పరిపాలనా కార్యకలాపాలతో జోక్యం కలుగ చేసుకోవడం ప్రభుత్వం ఉద్దేశ్యం కాదని రోడ్డు రవాణా సంస్థకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సకాలంలో సముచిత చర్యలను తీసుకొని తద్వారా సంస్థను మరింత పటిష్ఠంగా నిర్వహించి ప్రజలలో సంస్థ సర్వీసులపై అధారపడే విధంగా విశ్వాసం నెలకొల్పడానికి అధికారులకు స్వేచ్ఛ కలదన్నారు.

దిల్‌సుక్‌నగర్‌లోని బస్సు డిపోకు నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ రకమైన వాటిలో ఇది అయిదవ డిపో.

ప్రణాళికా స్వరూపంతగ్గినందువల్ల చతుర్థ ప్రణాళిక కాలంలో తమ కార్యకలాపాలకు రోడ్డురవాణా సంస్థకుకావలసినంత మొత్తం లభించకపోవచ్చునని ముఖ్యమంత్రిసూచించారు.

అందువల్ల ప్రస్తుతం సంస్థకుపనిచేస్తున్న సిబ్బందిని భర్తీ చేయడానికి సంస్థకు సంబంధించిన అధికారులు ఉద్యోగులు మరింతగా కృషి చేయాలన్నారు. ఇందుకోసం వారు గట్టి కృషి చేయగలరన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు.

గత కొద్ది సంవత్సరాలలోను ఆర్. టి. సి. కి అవసరమైన నిలవ ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేయలేక పోయిందని ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. పాక్ దురాక్రమణ, అనావృష్టి మొదలయిన పరిస్థితులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వచ్చిందన్నారు. సంస్థ అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

ఆర్. టి. సి. వారు లేదు లోపాలను నెమ్మదిగా జాగ్రత్తగా మరించుకోవడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్త పరచారు. ఈ రంగంలో చెప్పుకో తగిన అభివృద్ధి కలదన్నారు.

ఆర్. టి. సి. సర్వీసులను మెరుగు పరచి పటిష్ఠం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక సంఘాలు, రోడ్డు రవాణా సంస్థల మధ్య సహకార, సమన్వయ చర్యల కోసం సమన్వయ సంబంధాలు నెలకొల్ప వలసిన అవసరాన్ని ముఖ్య మంత్రి వివరించారు.

ఆర్. టి. సి. మాజీ చైర్మన్ శ్రీ వి. బి. రాజు సేవలను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు. శ్రీ రాజు అధికారంలో ఉన్నకాలంలో సంస్థ మంచి అభివృద్ధిని సాధించింది.

"గత రెండు సంవత్సరాలలోను ఆర్. టి. సి. వ్యవహారాలను ఆయన నిర్వహించిన తీరుకు నేను నా సంతృప్తిని బాహాటంగా వెల్లడిస్తున్నాను"అని ముఖ్యమంత్రి అన్నారు.

సభకు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు. నగర అభివృద్ధి సంస్థను త్వరగా నెలకొల్ప వలసిందిగా కోరారు. హైదరాబాద్ నగరం ఒక తీరుతెన్నూ లేకుండా పెరుగుతున్నదని 'టవున్ ప్లానింగ్' లేదని ఆయన అన్నారు.

ఆర్. టి. సి. కి వలసిన అధికారులను తరచు నియామకం చేయరాదని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అలామార్పడంవల్ల సంస్థ సామర్థ్యం దెబ్బతింటున్నదన్నారు.

వెంకటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి బదిలీ విషయం ఆయన ప్రస్తావించారు. ఆర్. టి. సి. లో ఉండగా ఆయన సమర్థుడైన అధికారిగా పేరు పొందారు. ప్రతి అధికారి ఆర్. టి. సి. లో కనీసం 10 సంవత్సరాలు ఉండడానికి అనుమతించాలన్నారు.

సంస్థ సాధించిన ఘన కార్యాలను ఆయన పేర్కొన్నారు. బస్సులపై వచ్చిన ఆదాయం నుంచి సంస్థకు నాలుగు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టాయన్నారు. 1962—63 60 లక్షల నష్టం ఉండగా 1965—66 నాటికి సంస్థ 39 లక్షల లాభాన్ని సమకూర్చుకొంది. ఒక సంవత్సర కాలంలో 189 పాత బస్సుల స్థానే కొత్త వాటిని చేశారు. బస్సు టైర్ల రిట్రేడింగ్ ప్రారంభించారు.

బస్సుల బాడీల నిర్మాణము, విడిభాగాల ఉత్పత్తి ప్రారంభించాలని సంకల్పించినట్టుగా పేర్కొన్నారు. నష్టాలపై నడువవలసిన అవసరం ఇప్పుడు సంస్థకు లేదన్నారు.

నగరంలో ఎక్కువ బస్సుల కావాలన్న కోర్కె విషయం ప్రస్తావిస్తూ ప్రస్తుతం రోడ్లపై గల రద్దీ దృష్ట్యా ఎక్కువ బస్సులను వేస్తే రోడ్లపై బస్సుల వరస గోడ రిస్తుందన్నారు.

ప్రజల మన్నలను చూరగొనడానికి మైత్రీ కృతతో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని శ్రీ రాజు ప్రశంసించారు.

తాము చేయగలిగితే నగరంలోని బస్సుల నిర్వహణను చేబూని దానిని లాభాపాటిగా నిర్వహించవలసిందిగా ప్రయివేటు జయుమానులకు సవాల్ చేశారు.

ప్రభుత్వ రంగంలోని సంస్థలు ప్రయివేటు రంగంలోని సంస్థల కన్న సమర్థవంతమైనవని, నిజాయితీగలవన్న అభిప్రాయాన్ని ప్రజలలో కలుగచేయడానికి ఆర్. టి. సి. యత్నిస్తున్నదన్నారు.

తాను ఆర్. టి. సి. అధ్యక్షునిగా వున్నప్పుడు ముఖ్యమంత్రి, రవాణా మంత్రులు అందచేసిన సహకారానికి ఆయన కృతజ్ఞత వెల్లడించారు. వారి సహకారమే లేకుండా ఉంటే ఈ ప్రగతి సాధ్యమైయేది కాదన్నారు.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ కె. రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రికి, శ్రీ రాజుకు స్వాగతం చెప్పారు.

సిటీ సర్వీసులు మూడులక్షలనష్టంపై నడుస్తున్నట్టు చెప్పారు. బొంబాయి, ఢిల్లీలోని రోడ్డు రవాణా సంస్థలతో పోల్చినప్పుడు ఈ నష్టం చాలా తక్కువ అని అన్నారు. బస్సుల రాక పోకలను సమర్థంగా నిర్వహించడం ద్వారా ఈ నష్టాన్ని భర్తీ చేయనప్పుడు నన్ను విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరచారు. ఈ ఉద్దేశ్యంలోనే నగరంలో ఎక్కువగా బస్సు డిపోలు నిర్మించడం జరుగుతున్నదన్నారు.

నిర్వహణ డైరెక్టర్ శ్రీ సుబ్బరామయ్య వందన సమర్పణ చేశారు.

## "నిష్కామకర్మ చేయండి"
### కృష్ణాష్టమి ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 8 : భారతీయులు శ్రీరామ, శ్రీ కృష్ణ అవతారాలను ఎక్కువగా కీర్తిస్తున్నారు. శ్రీ కృష్ణభగవానుడు అర్జునికి బోధించిన గీతా రహస్య సారం నిష్కామకర్మ. అగీతా రహస్యాన్ని మనం గుర్తెరిగి మనవిధ్యుక్త ధర్మాలను నిర్వహిస్తూ నిష్కామకర్మ చేసి మన జీవితాలను ధన్యం చెసుకోవాలి" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి బూర్గుల రామకృష్ణారావు ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఆధ్వర్యాన జరిగిన శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాల సందర్భంలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

శ్రీ వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ ధనులాల్ స్వాగతమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యర్యాన ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన ప్రశాంతంగా, ప్రశంసనీయంగా, పేద ప్రజలను ఉద్ధరించేదిగా ఉన్నదనీ, వారి పరిపాలన పథకాలపాటు కొనసాగాలని కోరుతున్నామని తెలియజేశారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు : కృష్ణాష్టమి భారతీయులందరికీ చాలా పర్వదినం. ఈ జన్మాష్టమినాడు వేడుకలు, వినోదాలు పట్టణాలలో, పల్లెలలో ఉల్లాసంగా జరుపుకొంటారు. ఆటల నాట్యమర్దనతో సంతోషంతో మైమరచి ఉంటారు. కృష్ణభగవానుని లీలలు గురించి, జీవితాన్ని గురించి ఈనాడూపమం పండితులువల్ల తెలుసుకొని గ్రహించాలి . కృష్ణలీలలు గురించి మీరందరు తెలుసుకునే ఉంటారు. పిల్లలు మొదలు పెద్దలవరకుకూడా కృష్ణభగవానుని అనేకాంశాలు ఎందరినో ఆకర్షించింది. మన జీవిత రహస్యం తెలియాలంటే భగవద్గీతా రహస్యాన్ని తెలుసుకోవాలి. గీతా రహస్యం ఒక ముక్కలో చెప్పాలంటే నిష్కామకర్మచేయాలి. రేపల్లెవాడలో గోప కులంలో పెరిగిన కృష్ణభగవానుడు ఆదర్శ పురుషుడుగా యాదవులు ఆరాధిస్తున్నారు. పంజాబులోని అన్ని వర్గాల వారు విద్యనభ్యసించి జ్ఞానము సముపార్జించి ఆత్మోద్ధరణకు సంఘోద్ధరణకు దేశోద్ధరణకు శ్రద్ధవహించి కృషిచేయాలి.

ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ అదం మాలిక్ ఈనెల 4వ తేదీన రాజఘాట్‌లో గాంధి సమాధిపైన పుష్పగుచ్చాలు సమర్పించారు.

## స్వచ్ఛమైన సంస్థ నిర్మాణమే లక్ష్యంగా కాంగ్రెస్‌నుండినిష్క్రమణ
### రాజీనామాకారణాలపై కబీర్ వివరణ: కాంగ్రెస్‌పై బలీయమైన ముఠాఆధిపత్యం ఏర్పడిందని విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 :

"శక్తివంతమైన కొన్ని ముఠాలు" కాంగ్రెస్ సంస్థను స్వాధీనపరచుకొని, రాజ్యాంగబద్ధమైన పురోగతిలో ప్రజల విశ్వాసాన్ని తగ్గించివేసినవనీ, మౌళికమైన సూత్రాలపట్ల విశ్వాసంతో పనిచేసే 'నూతన కాంగ్రెసును' నిర్మించటానికే తాము రాజీనామా చేశామనీ, మాజీ కేంద్రమంత్రి శ్రీ హుమయూన్ కబీర్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌కు వ్రాసిన లేఖలో వివరించారు.

రాష్ట్రాల ఎన్నికలలో, పశ్చిమ బెంగాల్ లోనూ, మరికొన్ని యితర రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ పరాజయం పొందటం లభ్యమని ఆయన లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో ఉండి సంస్థను సంస్కరించటానికి ప్రస్తుతం చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదని, అందువల్ల సంస్థను విడిచి వెళ్లటం అవసరమైందని శ్రీ కబీర్ వివరించారు.

కాంగ్రెస్ సూత్రాలైన సమానత్వం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం నిరాకరణీయమైనవని చెబుతూ, ఈ సూత్రాల అమల్ తరచు జరగనందుకు ఉండటం లేదని, ఈ సూత్రాల ప్రమేయానికీ, ఆచరణకూ మధ్య గల వ్యత్యాసం ఏడాదికి ఏడాది పెరుగుతూవుందని ఆయన చెప్పారు.

సమాజ వ్యతిరేక శక్తులు సమాజిత వ్యవస్థకు భంగం కలిగిస్తున్నాయనీ, శక్తివంతమైన కొన్ని వర్గాల కోసం ప్రజాస్వామ్యాన్ని బలిపెట్టటం జరుగుతున్నదనీ ఆయన విమర్శించారు.

సామ్యవాదం అనేది "అస్పష్టమైన ఒక ఆశయం"గా మిగిలి పోయిందనీ, సాంఘిక అసమానత్వం, అన్యాయం సమాజంలోని వివిధ వర్గాల వారి మధ్య వ్యత్యాసాన్ని పెంచిందనీ ఆయన పేర్కొన్నారు.

పార్టీకి పట్టిన పెడ దేశమంతటికీ పాకిందనీ, అయితే పశ్చిమ బెంగాల్‌లో అంతగా పరిస్థితి ఎక్కడా క్షీణించలేదనీ శ్రీ కబీర్ అన్నారు.

అవినీతిపరులూ, నీతి నియమాలు లేని వారూ ఒక కూటమిగాజేరి, పశ్చిమ బెంగాల్‌లో సంస్థను స్వాధీనపరచుకొన్నారనీ, కాంగ్రెస్ ప్రతి సూత్రాన్ని వారు ఉల్లంఘిస్తున్నారనీ శ్రీ కబీర్ చెప్పారు.

ఇంతా పరిరంగా పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పూర్తిగా ఏకాకి అయిపోయిందనీ, ఎవరికీ దానిపట్ల విశ్వాసం లేదనీ, శ్రీ కబీర్ అన్నారు. అప్రతిష్ట పాలైన నాయకత్వం పట్ల, వారి "కిరాయి మద్దతుదార్ల" పట్ల ప్రజలకున్న అసహ్యం, సంస్థపై విశ్వాసం పోవడానికి దారితీసిందని ఆయన వివరించారు.

శ్రీ కబీర్ యిలాంటి లేఖనే ప్రధానికి కూడా పంపారు.

శ్రీ కబీర్ తమ లేఖను నేడు పత్రికలకు విడుదల చేశారు. పశ్చిమ బెంగాల్‌లో యిటీవల ఏర్పాటైన బంగ్లా కాంగ్రెస్‌లో చేరాలని ఆయన ఉద్దేశిస్తున్నట్లు తెలుస్తున్నది.

## "నిష్కామకర్మ చేయండి"
### కృష్ణాష్టమి ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 8 : భారతీయులు శ్రీరామ, శ్రీ కృష్ణ అవతారాలను ఎక్కువగా కీర్తిస్తున్నారు. శ్రీ కృష్ణభగవానుడు అర్జునికి బోధించిన గీతా రహస్య సారం నిష్కామకర్మ. అగీతా రహస్యాన్ని మనం గుర్తెరిగి మనవిధ్యుక్త ధర్మాలను నిర్వహిస్తూ నిష్కామకర్మ చేసి మన జీవితాలను ధన్యం చెసుకోవాలి" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి బూర్గుల రామకృష్ణారావు ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఆధ్వర్యాన జరిగిన శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాల సందర్భంలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

శ్రీ వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ ధనులాల్ స్వాగతమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యర్యాన ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన ప్రశాంతంగా, ప్రశంసనీయంగా, పేద ప్రజలను ఉద్ధరించేదిగా ఉన్నదనీ, వారి పరిపాలన పథకాలపాటు కొనసాగాలని కోరుతున్నామని తెలియజేశారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు : కృష్ణాష్టమి భారతీయులందరికీ చాలా పర్వదినం. ఈ జన్మాష్టమినాడు వేడుకలు, వినోదాలు పట్టణాలలో, పల్లెలలో ఉల్లాసంగా జరుపుకొంటారు. ఆటల నాట్యమర్దనతో సంతోషంతో మైమరచి ఉంటారు. కృష్ణభగవానుని లీలలు గురించి, జీవితాన్ని గురించి ఈనాడూపమం పండితులువల్ల తెలుసుకొని గ్రహించాలి . కృష్ణలీలలు గురించి మీరందరు తెలుసుకునే ఉంటారు. పిల్లలు మొదలు పెద్దలవరకుకూడా కృష్ణభగవానుని అనేకాంశాలు ఎందరినో ఆకర్షించింది. మన జీవిత రహస్యం తెలియాలంటే భగవద్గీతా రహస్యాన్ని తెలుసుకోవాలి. గీతా రహస్యం ఒక ముక్కలో చెప్పాలంటే నిష్కామకర్మచేయాలి. రేపల్లెవాడలో గోప కులంలో పెరిగిన కృష్ణభగవానుడు ఆదర్శ పురుషుడుగా యాదవులు ఆరాధిస్తున్నారు. పంజాబులోని అన్ని వర్గాల వారు విద్యనభ్యసించి జ్ఞానము సముపార్జించి ఆత్మోద్ధరణకు సంఘోద్ధరణకు దేశోద్ధరణకు శ్రద్ధవహించి కృషిచేయాలి.

## వెనుకబడిన వర్గాల అభివృద్ధికి 180 కోట్లు
### చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో కేటాయింపు: కొండజాతుల సంక్షేమానికి కృషి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

వెనుకబడిన వర్గాల సంక్షేమ కార్యకలాపాలకు చతుర్థ ప్రణాళికముసాయిదాలో 180 కోట్ల రూపాయలను కేటాయించారు ఇందులో షెడ్యూల్డ్ తెగలవారికి 100 కోట్లు, షెడ్యూల్డ్ కులాలవారికి 66 కోట్లు, లదితర పథకాలకు 14 కోట్లు కేటాయించారు.

సమాజంలో మిగిలిన జనాభాలో వెనుకబడిన వర్గాల వారిని సంఘటిత పరచే కార్యక్రమం చతుర్థ ప్రణాళికా కాలంలో మరింత త్వరితంగా కొనసాగిస్తాయి.

షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు, లదితర వెనుకబడిన వర్గాలు లక్ష్యకంగాను, సాంఘికంగాను త్వరితగతిని పురోగతి చెందవలసిన అవసరాన్ని గుర్తించడం జరిగింది. గతంలో కార్యక్రమం మందకొడిగా సాగడానికి గల కారణ భూతమైన అంశాలను కొత్త ప్రణాళికలో గుర్తించి వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు పరచడానికి ప్రత్యేక పరిపాలనాయంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరుగనున్నది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో మూడు కోట్ల కొండజాతులవారు ఉన్నారు.

కొండజాతులవారు నివసించే ప్రాంతాలను మెరుగుపరచడానికి కృషి జరుగుతుంది.

50 శాతంకన్నా ఎక్కువమంది కొండజాతులవారు ఉన్న ప్రాంతాలను కొండజాతుల అభివృద్ధి బ్లాకులు కిందకు తీసుకు వస్తారు. ఒక జిల్లాలోని కొండ జాతుల బ్లాకులను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచడానికి ఒక ప్రాంతంగా లేదా ఎక్కువ ప్రాంతాలుగా పరిగణించడం జరుగుతుంది.

రొడీషియాపై

## బ్రిటన్ వైఖరికి ఘనా కెన్యాల తీవ్ర విమర్శ
### స్మిత్‌ను గద్దె దింపేందుకు మరో ఏడాది వేచి వుండాలని సింగపూర్ సూచన

లండన్, సెప్టెంబర్ 8:

రొడీషియాపట్ల బ్రిటన్, తాను అనుసరిస్తున్న విధానాలకు, నేడు జరిగిన కామన్వెల్తు ప్రధానుల సభలో ఘనా, కెన్యాల నుంచి వచ్చిన తీవ్రవిమర్శలను ఎదుర్కోవలసి వచ్చింది.

నిన్నటి సమావేశంలో బ్రిటిష్ ప్రధాని విల్సన్ విధానాలపై జాంబియా విరుచుకుపడగా తూపారి ఘనా కెన్యాలు దుయ్యబట్టాయి.

బ్రిటన్ నాయకత్వాన ప్రవేశపెట్టబడిన ఆర్థిక ఆంక్షలు ఆచరణలో పూర్తిగా విఫలమైనందున రొడీషియాలో స్మిత్ తిరుగుబాటు ప్రభుత్వాన్ని గద్దెదించడానికి బలప్రయోగం తప్ప అన్యమార్గంలేదనిజాంబియా ప్రతినిధి నిన్నటి సమావేశంలో గట్టిగా చెప్పారు.

బలప్రయోగ చర్యల ద్వారా స్మిత్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు తాను సిద్ధంగాలేనని బ్రిటన్ మొన్న స్పష్టం చేసింది.

కామన్వెల్తు వ్యవస్థ విచ్ఛిన్నం కాకుండా తప్పించేందుకు వీలుగా సింగపూర్ ప్రధాని లీ కాన్

# గోదావరినది వరద ఉధృతం తగ్గుదల

## ధవళేశ్వరం ఆనకట్టవద్ద 17.5, రైలు వంతెనవద్ద 63.8 అడుగులు నీరు

("ఆంధ్రపత్రిక" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబర్ 8 : గోదావరి నది వరద ప్రస్తుతం నేటి ఉదయం 9 గంటలకు ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 17.5 అడుగులు ఉంది. రైల్వే వంతెన వద్ద నీటి మట్టం 63.8 అడుగులు ఉంది.

ఆల్కాట్ గార్డెన్స్, కేయ్యూటెట్ట, అర్వపురంలోని ఎత్తైన ప్రాంతాలు, వీధులు జలమయమైనందున, ఆ ప్రాంతాలలోని జనం అధికారుల సలహాపై మెట్ట ప్రాంతాలకు తరలి వెళ్లారు. రాత్రల్లా పోలీసులు, రెవిన్యూ సిబ్బంది గట్ల మీద కాపలా ఉన్నారు. పబ్ కలెక్టర్ శ్రీ వేణుగోపాల్, సూపర్ింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వరదాచారి, నీరు పొరుగుతున్న ప్రాంతాలలో భద్రక బస్తాలు వేయిస్తున్నారు.

భద్రాచలం వద్ద నదికి వరద తగ్గుతున్నట్లు వార్తలు వచ్చినందున నేటి పాయంత్రానికి, అక్కడ కూడా తగ్గవచ్చునని కుంటున్నారు. సరంగి రేలు బండ్లు నడుస్తూనే ఉన్నాయి గాని తాడేపల్లిగూడెం, విజయవాడ పట్టణాలకు వెళ్లే లోకల్ బండ్లన, ఆ పట్టణాల నుంచి వచ్చే లోకల్ బండ్లను రద్దు చేశారు.

### లంక ప్రాంతాల నుంచి

దొడ్డిపట్ల, భీమలపురం, కోడేరు, వై. వి. లంక, బాదువనవరసపురం లంక ప్రాంతాలలోని పందలాది జనాన్ని లాంచీల మీద సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరద కట్ట పొడవున పోలీసు బందోబస్తు ఏర్పాటు అయింది. 1953—54 సంవత్సరంలో లక్ష్మీశ్వరం వద్ద కొత్తగా నిర్మించిన వరద కట్టను పరిశీలించారు. స్లూయిస్‌ల వద్ద నీరు కారుతున్న ప్రదేశాలలో ఇసుక బస్తాలు వేశారు.

నరసాపూర్, దొడ్డిపట్ల, కోడేరుల వద్ద పడవల రాకపోకలను నిలిపి వేశారు. వరద బాధితులకు నరసాపూర్ హైస్కూలులో ఆశ్రయం ఇచ్చారు. శ్రీ కె. రామకృష్ణమూర్తి వారికి భోజన సదుపాయాలు కల్పించారు. రెవెన్యూ, పబ్లిక్ వర్క్స్, పోలీసు శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి వరద కట్టను కాపాడుతున్నారు.

—:o:—

## లాల్ బహదూర్ జీవిత చరిత్ర

### అన్ని భాషలలో ప్రచురణకు స్మారక సంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 : స్వర్గీయ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి జీవిత చరిత్రను అన్ని భారతీయ భాషలలో ప్రచురించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ స్మారక నిధి సంస్థ వారు శ్రీ శాస్త్రి జీవిత చరిత్ర వ్రాయ వలసిందిగా కొంత మంది ఉత్తమ రచయితలను కోరనున్నారు.

జాతీయ నాయకుల జీవిత చరిత్రలకు సంబంధించిన పాత్ర గ్రంథాలలో శ్రీ లాల్ బహదూర్ జీవితానికి, ముఖ్యంగా ప్రధాన మంత్రి పదవిలో ఆయన నిర్వహించినపాత్రకు ప్రాధాన్యమిస్తూ ఒక ప్రకరణాన్ని చేర్చవలసిందిగా, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖను కోరడానికి కూడాజాతీయ కమిటీ నిర్ణయించింది

ప్రతి ఏటా లాల్‌బహదూర్ స్మారక ప్రసంగాలు ఏర్పాటు చేసి, స్వదేశంలోని వారిని కాక, విదేశాల నుంచి కూడా విద్యావేత్తలను వక్తలుగా ఆహ్వానించాలని వివిధ యూనివర్సిటీలకు ఈకమిటీ విజ్ఞప్తి చేసింది.

శ్రీ శాస్త్రి స్మారకార్థం, భారతీయ తత్వ శాస్త్రం, లేదా అంతర్జాతీయ సంబంధాలు అనే అంశాలపై ప్రసంగాలనుఏర్పాటు చేయవలసిందిగా కాశీ విద్యాపీఠం వారిని కమిటీ కోరింది.

ప్రతిభ గల విద్యార్థులకు ప్రతి ఏటా ఇవ్వడానికి లాల్‌బహదూర్ స్మారక బహుమతులను ప్రవేశ పెట్టవలసిందిగా విద్యా మంత్రిత్వ శాఖను కోరడానికి కమిటీ నిర్ణయించింది.

శ్రీ శాస్త్రికి ఆశ్రిత దాయకమైన వ్యవసాయ శాస్త్రంలో పట్టభద్రులైన విద్యార్థులు దేశంలో గాని లేదా విదేశాలలోన గాని ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థిక సహాయం చేయవలసిందిగా కూడా విద్యా మంత్రిత్వ శాఖను కోరాలని సంకల్పించారు.

శ్రీ లాల్‌బహదూర్ ఇష్టమైన, హిందీ భాషలో చేసిన సుదీర్ఘ ప్రసంగాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచి, అయన జయంతి నాటి సందర్భంలో ప్రసారం చేయవలసిందిగా రేడియో, సమాచార మంత్రిత్వ శాఖను విజ్ఞప్తి చేశారు.

శ్రీ శాస్త్రి పర్యటన సందర్భంలో కీసా వస్త్రకు, జవానుకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేయాలని ఆలిండియా రేడియో అధికారులను కోరారు.

శాస్త్రి స్మారక నిధి సంస్థ వారు దేశంలోని అన్ని కేంద్రాలలోను సాంస్కృతిక కేంద్రాలను, వ్యాయామ శాలలను నెలకొల్పాలని

### న్యూయార్క్ స్టాక్ మార్కెట్

న్యూయార్క్, సెప్టెంబరు 8.

| | |
|---|---|
| ప్రారంభ ధర | 21.80 |
| మునుపటి ధర | |

## కామరాజ్ నిర్ణయం పెండా

### సందా నరాయణప్ప వివరణ

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 8 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి చెందిన 22 మంది సభ్యత్వం విషయంలోగల ఆక్షేపణలపైనా ప్రదేశ్ ఎన్నికల సంఘానికి శ్రీ వి.బి. రాజు సభ్యత్వం చెల్లుబాటు విషయంలో శ్రీ కామరాజ్ తమ నిర్ణయాన్ని తరువాత తెలియజేస్తారని ప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ అధికారి శ్రీ సందా నారాయణప్ప నిన్న సాయంత్రం చెప్పారు.

వాయుకుంఠను సంప్రదించిన అనంతరం పి.ఇ.సి. ఎన్నికల సెప్టెంబరు 29న జరుపవచ్చునని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పినట్లు వారు తెలిపారు.

22మంది ప్రతినిధుల విషయం నాకు వచ్చిన ఆక్షేపణలను ఎ.ఐ.సి.సి. పరిశీలించింది. ప్రదేశ్ ఎన్నికల సంఘంలో శ్రీమతి బన్ను సభ్యత్వం విషయమై ఎట్టి అభ్యంతరం నాకు తెలిసినంతవరకు తెలియజరచ లేదని శ్రీ నారాయణప్ప చెప్పారు.

అనంతపురంజిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షుడుగా ఎన్నికయినందున శ్రీ చిదంబర రెడ్డి తన సభ్యత్వానికిరాజీనామాచేస్తే ఏర్పడిన ఖాళీలో ప్రదేశ్ ఎన్నికల సంఘానికి శ్రీమతి రుక్మిణమ్మ ఎన్నికైనారన్నారు.

ఎన్నికల విషయాలకు సంబంధించి అఖిల భారత కాంగ్రెసు సంఘం తన అభిప్రాయాలు తెలుసుకొన్నదన్నారు.

## ఈజిప్టులో కమ్యూనిస్టు పార్టీ రద్దు

### సుప్రీం సెక్యూరిటీ కోర్టు ఉత్తర్వు : పార్టీ ప్రధాన కార్యదర్శికి కఠిన శిక్ష

కైరో, సెప్టెంబరు 8 : ఈజిప్టు కమ్యూనిస్టుపార్టీని రద్దుచేస్తూ, నేడు సుప్రీం సెక్యూరిటీకోర్టు ఉత్తర్వు చేసింది.

ఉత్తర్వుద్వారా, 2 వేల ఈజిప్టు పౌండ్లకు సైగానున్న ఆ పార్టీ ఆస్తి ప్రభుత్వ స్వాధీనం చేయబడింది. ఈ వార్తను మధ్యప్రాచ్య వార్తా సంస్థ తెలియజేసింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హుస్సేన్ ఆహూక యూరజ్జీవ కాయకష్టపు శిక్ష కోర్టు విధించింది.

—:o:—

## ఢిల్లీ — మద్రాసు విమానానికి యాంత్రికమైన ఇబ్బంది

హైదరాబాద్, సెప్టెంబర్ 8 : భారత్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌వారి ఢిల్లీ—మద్రాస్ కారవెల్లి విమానం యాంత్రిక సంబంధమైన ఇబ్బంది కారణంగా జేనంపేట విమాన నాశ్రయంలో నేడు ఏడు గంటలపాటు నిలుపుదల చేశారు.

విమానం మధ్యాహ్నం 12—10 గంటలకు సరిగా చేరింది. మధ్యాహ్నం 12—55 కు బయలుదేరవలసి వుంది. యాంత్రిక సిబ్బంది బాగుచేసిన అనంతరం సాయంత్రం 6—45 గంటలకు విమానం మద్రాసు బయలు దేరి వెళ్ళింది.

—:o:—

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 : పార్లమెంటులో వారం రోజుల పర్యటన నిమిత్తం అయిదుగురు సభ్యులుగల పార్లమెంటరీ ప్రతినిధివర్గం నేడు ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్లింది.

ఈ ప్రతినిధివర్గంలో యు. ఎం. త్రివేది, ప్రకాశ్‌వీర్‌శాస్త్రి, ఎల్. ఎం. సింఘ్వి, రావు సేవక్ యాదవ్, ముల్కా గోవిందరెడ్డి కలరు.

# ఆహార లక్ష్యసాధనలో ప్రభుత్వ వైఫల్యం

## కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో విమర్శలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:

నాల్గవ ప్రణాళిక కాలంలో ధరల స్థిరీకరణ, 12 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయాలనే లక్ష్యసాధనలో ప్రభుత్వం సఫలం కాగలదా అని నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు

వార్షిక ప్రణాళిక గురించి చర్చించటానికై నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం మరాఠాసారి సమావేశమైంది.

అనేక మంది సభ్యులు, ప్రణాళికాంతానికి తత్ఫలితరిగా ఆహార స్వయం పోషకత్వాన్ని సాధించి తీరాలని కోరారు.

మూడు ప్రణాళికలో సంభవించిన ఘోర పరాజయాలవలన ఇప్పుడు ధరలు పెరుగుతున్నవనీ, పారిశ్రామిక రంగంలో మందకొడితనం అధికమైందనీ శ్రీ సి. డి. పాండే వివర్తించారని తెలుస్తున్నది.

13 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా లభించని వుత్పత్తి, శీఘ్ర ద్రవ్యోల్బణం ఏర్పడగా, ఇప్పుడు 24వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే పరిస్థితి ఎంత తీవ్రంగా వుండగలదో వూహించుకోవాలని ఆయన హెచ్చరించారు. దేశంలోని నిధుల గురించి ఎక్కువ అంచనాలు, ప్రణాళికలో ఖర్చు గురించి తక్కువ అంచనాలు వేయటం జరిగిందని శ్రీ ఆర్. వీ. నిల్లా అన్నారు.

మూడవ ప్రణాళికలో 8 కోట్ల టన్నుల ఆహారోత్పత్తి మాత్రమే జరిగినప్పుడు, నాల్గవ ప్రణాళికలో 12 కోట్ల లక్ష్యం ఎట్లా సాధించగలరనిఆయన అడిగారు.

వ్యవసాయ రంగంపై ప్రభుత్వం అలక్ష్యం ప్రదర్శించరాదని శ్రీ కె. డి. మాలవీయ పేర్కొన్నారు. దిగుమతులు దేశాభ్యుదయానికి ప్రతికూలమని, 1969 నాటికి ఏమైనా సరే దిగుమతి నిలిపివేయాలని ఆయన కోరారు.

నాల్గవ ప్రణాళికాంతానికి ఆహార స్వయం సమృద్ధి సాధించటం జరిగి తీరాలని శ్రీ హుధుర్ పేర్కొంటూ, దిగుమతులు మాత్రం నిలిపివేయరాదని అన్నారు.

## ఉక్కుకర్మాగారానికై తీవ్ర ఆందోళన

### రాజమండ్రి సభలో తెన్నేటి విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబరు 8 విశ్రమపురిలో నేడు జరిగిన అఖిలపక్ష బహిరంగ సభలో శాసనసభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు ప్రతిపాదనపై ప్రసంగించారు. 1963నుండి యుద్ధభేరులూ బూరమోగుతున్నట్లు సంబంధించిన సరిణామాలను గురించి శ్రీ విశ్వనాథం వివరిస్తూ, మాజీ ఉక్కుశాఖ మంత్రి శ్రీ సుబ్రమణ్యం యీ ఫ్యాక్టరీ నిర్మాణం గురించి బహిరంగంగా హామీ యిచ్చారని, ఆ తరువాత ఆయన నుండి పదవిని స్వీకరించిన మంత్రి యీ విషయంలో అనేక పెడలోచలు పెట్టారనీ, శంకుస్థాపన నిర్ణయాలు చేయనేలేదనీ విమర్శించారు.

విశాఖలో ఉక్కుకర్మాగారం ఏర్పాటు సాధించేందుకు ప్రజలు పెద్దపెట్టున ఆందోళన జరపాలని నూడా శ్రీ విశ్వనాథం ఉద్బోధించారు

విశాఖ ఉక్కుకర్మాగారం విషయమై ఏర్పాటు చేయబడిన యీ సభకు శ్రీ ఆదుల్ జబ్బార్ అధ్యక్షతవహించారు.

విశాఖలో ఉక్కుకర్మాగారం ఏర్పాటు ఆవశ్యకత గురించి శ్రీయుతులు జవార్ఖలాల (ప్రజాసోషలిస్టుపార్టీ), మల్లూరి సింగారపు రావు(కాంగ్రెసు), కృష్ణమూర్తి (జనసంఘం ప్రభృతులు ప్రసంగించారు.

# పాక్ - మలేసియాల మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణ

కౌలాలంపూర్, సెప్టెంబరు 8.

పాకిస్తాన్, మలేసియా దేశాలు దౌత్యసంబంధాలను పునరుద్ధరించుకోవాలని నిశ్చయించుకొన్నట్లు నేడు ప్రకటించారు.

గత అక్టోబరునెలలో మలేసియాతో దవుత్యసంబంధాలను పాకిస్తాన్ తెంచుకొన్నది. భారత, పాకిస్తాన్ సంఘర్షణపై సందర్భ సమావేశంలో మలేసియా శాశ్వత ప్రతినిధి శ్రీ రమణేసన్ వ్యాఖ్యానాలు లక్షకు వ్యతిరేకంగా చేయబడినదని పాకిస్తాన్ ఆగ్రహించి ఆ చర్య తీసుకొన్నది.

నేటినుండి దవుత్యసంబంధాలు పునరుద్ధరించుకోవాలని రెండు దేశాలు నిశ్చయించినట్లు నేడు ఒకసంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఇరాన్‌రాజు చేసిన ప్రయత్నంవలన దవుత్య సంబంధాల పునరుద్ధరణ సాధ్యమైందని, గత కొన్ని నెలలుగా ఇరాన్‌రాజు యీ ప్రయత్నంలో వున్నారని, ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రెండు దేశాల మధ్య దవుత్యసంబంధాలు గౌరవప్రదమైన పద్ధతిలో పునరుద్ధరించబడినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రెండు దేశాల మధ్య ఏ ప్రాతిపదికపై పరిష్కరించబడినవో యీ ప్రకటనలో పేర్కొనలేదు.

బహిరంగంగా మలేసియా క్షమాపణ చెప్పుకోవడే రెండు దేశాల మధ్య దవుత్యసంబంధాల పునరుద్ధరణ జరగదని ఇదివరలో పాకిస్తాన్ ప్రకటించింది. ఇటువంటిది అనలభవమని పాయివనెంలో టుంకు అబ్దుల్ రెహమాన్ ప్రకటించారు.

పందరి సమావేశంలో శ్రీ రమణేశ్ గత అక్టోబరు నెలలో చెప్పిన మాటలు పాకిస్తాన్‌ను బాధపెట్టేందుకు ఉద్దేశించినవి కాని, మలేసియా, పాకిస్తాన్‌కు అనధికారికంగా హామీ యిచ్చిందని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

అయితే మలేసియా యీవిధంగా బహిరంగ క్షమాపణ చెప్పుకొన్నదని అభిజ్ఞవర్గాలు భావించటంలేదు.

రెండు దేశాల మధ్య దవుత్యసంబంధాల పునరుద్ధరణకు పాకిస్తాన్ విదేశాంగమంత్రి పదవినుండి శ్రీ భుట్టో వైదొలగటం అధికంగా తోడ్పడిందని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.మలేసియాకు కీడుతలపెట్టి వ్యక్తిగా శ్రీ భుట్టోను యిదివరలో టుంకు అబ్దుల్ రహమాన్ అభివర్ణించారు.

పందర్భరంనుండి రెండు దేశాల మధ్య దవుత్యసంబంధాలు తేలవుటకే, వాణిజ్యసంబంధాలు కొనసాగుతూనే వున్నాయి. మలేసియాలో పాకిస్తాన్‌బ్యాంకు, జనవారమిండ్ల పనిచేస్తూనే వున్నాయి.

### టుంకు హర్షం

లండన్, సెప్టెంబర్ 8 : మలేసియా పాకిస్తాన్‌ల మధ్య తిరిగి దవుత్యసంబంధాలు నెలకొల్పబడటం తమకు అమితానందాన్ని కలిగిస్తున్నదని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ పేడిక్షుట అన్నారు.

నిజం చెప్పాలంటే, పాకిస్తాన్‌తో తమ దేశానికి ఎప్పుడూ లగాదా లేనేలేదని నేడు జారీచేసిన ప్రకటనలో టుంకు అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు.

కామన్వెల్త్ దేశాల సమావేశం జరుగుతూండగా దవుత్య సంబంధాలు పునరుద్ధరింపబడటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి ఇక్కడకు విచ్చేసిన శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్ ఇంకా కొన్ని అభిప్రాయభేదాలు వున్నప్పటికీ, వాటిని గమనించకుండా వుండుటకు ఉభయులూ సంసిద్ధంగా వున్నామని విశేషరులలో ప్రసంగిస్తూ టుంకు అన్నారు.

మలేసియా, పాకిస్తాన్‌లకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న పన్నియన్ అధికారులతో

## ఖమ్మం జిల్లాకు గోదావరి వరద సహాయ చర్యలు : ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 8 : ఖమ్మం జిల్లాలో గోదావరివరదవల్ల కలిగిన నష్టాలపట్ల నేడు ఈ సభ్యులతో ప్రజలకు అవసరమైన సహాయం చేయవలసిందిగా ఆ జిల్లాకలెక్టర్‌కు ఉత్తర్వులు జారీచేశామని ఆయన చర్యలీసుకున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి పరిస్థితిని అధికారుల నుంచి ఎప్పటి కప్పుడు తెలుసుకుంటున్నారు. ప్రజలకు చేయవలసిన సహాయాన్ని అధికారులు సమర్థవంతంగా చేయటమేగాకుండా ప్రజలు కూడా వారికి తోడ్పడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి త్వరలోనే తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటించనున్నారు.

## ఒరిస్సా మంత్రుల రాజీనామా

(1వ పేజీ తరువాయి)

తమ వాంచను కొందరు మంత్రులు, ఉప మంత్రులు వ్యక్తం చేశారని కూడా ఆయన చెప్పారు.

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కొందరు మంత్రులు రాజీనామాలు వార్తలో కొంతవిజం వున్నదని అన్నారు. మిగిలిన ప్రశ్నలకు సమాధానాలికి చేవివుండవలసిందని ఆయన అన్నారు.

నేటి సాయంత్రం ఏర్పాటైన ఒరిస్సా మంత్రివర్గ సమావేశం రద్దయింది.

మంత్రివర్గంలో 13వ సభ్యుడైన శ్రీ అనూప్‌సింగ్‌దేవ్ (సమాజవాదిపార్టీ, పంచాయితీ రాజ్యశాఖ ఉపమంత్రి) నిన్నటినుంచి రాజధానిలో లేరు.

తమతో సంప్రదించకుండా పార్టీపరిషత్‌లో మార్పులు చేసినందుకు అభ్యంతరం తెలుపుతూ ఈ మంత్రులు తమ రాజీనామా పత్రాలు సమర్పించినట్లు తెలుస్తున్నది. దీని వల్ల ముఖ్యమంత్రికి తమపై విశ్వాసం లేనట్లు కనపడుతున్నదని వారన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ సెప్టెంబర్ ఆరవ తేదీన ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చిన తర్వాత లయదతో మంత్రులు, కాంగ్రెసు నాయకులు రెండు రోజులపాటు తీవ్రంగా చర్చలు జరిపినప్పటి ఈ రాజీనామాలు సమర్పించడం జరిగింది.

శ్రీ త్రిపాఠీ చర్యకు తీవ్రమైన అభ్యంతరం తెలుపుతూ మూడు రోజుల క్రితం శ్రీ పట్నాయక్ ముఖ్యమంత్రికి ఒకటి, రెండు లేఖలు వ్రాసినట్లు తెలుస్తున్నది.

రాజీనామా చేసిన మంత్రులు, ఉపమంత్రులపేర్లు ఇవి:

మంత్రులు: శ్రీయుతులు నీలమణిరావుత్రే (ఉపముఖ్యమంత్రి) సత్యప్రియ మొహంతి (రెవిన్యూమంత్రి), డాక్టర్ పి. వి. జగన్నాథ రావు (ఆరోగ్యశాఖామంత్రి), పద్మలా బాబు (న్యాయశాఖామంత్రి), టి. నంద్సు (గ్రామీణ పంచాయితీశాఖామంత్రి) డాక్టర్ రామప్రసాద్ మిశ్రా (వ్యవసాయమంత్రి), ఉపమంత్రులు: శ్రీయుతులు ప్రఫుల్లదుల్లిక్ (నీటిపారుదల, విద్యుచ్ఛక్తి), శ్రీమతి సరస్వతి ప్రధాన్ (విద్య), చంద్రమోహన్‌సింగ్ (రెవిన్యూ), చిత్తరంజన్ నాయక్ (పరిశ్రమలు), మదన్‌మోహన్ ప్రధాన్ (వ్యవసాయం), సంతోష్‌కుమార్ పాడా (గనులు).

## 180బస్తాల యూరియా ఎరువుల పట్టివేత

బందరు సెప్టెంబరు 8 : 6వ తేది రాత్రి లాడేళ్లగూడెంనుండి కృష్ణా జిల్లాలోని వానాయలులంక గ్రామమునకు ఎరువుల మిక్చర్లు పేరులో ఒక లారీలో వస్తున్న 180 బస్తాలయూరియాను కృష్ణాజిల్లా, పెదపూడి వద్ద జిల్లా సరఫరాల అధికారి పట్టుకుని ఈ సరుకును జిల్లా వ్యవసాయ శాఖాధికారికి అప్పగించారు.

తదేతర్థి వీరంకి లాకులో చాలు వ్యాపారం నిమిత్తము తూకంవేస్తున్న 200 క్వింటాళ్ల ధాన్యాన్ని ఈ అధికారి శ్రీ ఎన్. బాలాజీసింగ్ తమ సిబ్బందితో పట్టుకొని ప్రజల వాడకానికి మిల్లుకు పంపివేశారు.

—:o:—

అహమ్మదాబాద్ సెప్టెంబర్ 8 : పార్లమెంటు సభ్యులు, మహాగుజరాత్ జనతాపరిషత్ అధ్యక్షులు శ్రీఇందులాల్‌యాజ్ఞిక్ డిటెన్షను ఉత్తర్వును గుజరాత్ ప్రభుత్వం నేడు రద్దు చేసింది.

## సమర్థవంతంగా ఆర్.టి.సి. నిర్వహణకు అడ్డుతగిలే నియమాలు ప్రభుత్వానికి

### శ్రీ వి. బి. రాజు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 8 : రోడ్డు రవాణాసంస్థ ఖర్చుటికంటె బాగా నడిచేలా చూసేటానికి ప్రభుత్వస్థాయిలో వివిధ పరిపాలన సంబంధమైన సమస్యలు అడ్డుగా వున్నవని ఆర్. టి. సి. మాజీ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు నిన్న ఇక్కడ అన్నారు.

అఖిలభారత సిటిబస్టేషన్ ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహించిన సందర్భంగా హాజరయిన, శ్రీ రాజు ఆర్. టి. సి. బోర్డులో సభ్యులుగావున్న కొన్ని శాఖల కార్యదర్శులు బోర్డు నిర్ణయాలను ఏకగ్రీవంగా ఆమోదించి, ఆ నిర్ణయాలనే శాఖాకార్యదర్శులుగా వ్యవహరించేప్పుడు కాదనటంలేదు. ఆశ్చర్యం ప్రకటించారు.

బస్సులను ఒక నియమం కాకపోతే మరొక నియమానికి వ్యతిరేకంగా నడిపినందుకు ఆర్. టి. సి. రు. 2 లక్షలు అపరాధంగా చెల్లించిందని ఆయన తెలిపారు.

ఆర్. టి. సి. అపరాధం చెల్లించినా, ఆ మొత్తం ప్రభుత్వంలో ఒక మూలనుంచి అదే ప్రభుత్వంలో మరోమూలకు పోతున్న దనేది వాస్తవికంగా జరుగుతున్నదిగదా అయన అన్నారు.

ఒక బస్సును జిల్లాలోగాని, నగరంలోగాని ఒక మార్గంలో నడుపుటకు ఒక బస్సును, రోడ్డురవాణ అధికారిపద్ద (రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ) రిజిస్టరుచేస్తే, వేరేమార్గంలో దాన్ని నడపటం నేరం అవుతుందని అన్నారు. రోడ్డు రవాణాసంస్థ ప్రభుత్వపరిధి బస్సులను ప్రయాణికుల సౌకర్యానికి అనువుగా నడపటంగాని, అనవసర నియమాలకు అంటిపెట్టుకోటం కాదని శ్రీ రాజు పేర్కొన్నారు.

గౌరూడ డిపోలో బస్సులువున్నా, ప్రయాణికులుకూడ తగినంతమంది వున్నా, ఒకమార్గంలో బస్సు నడపటానికి లైసెన్సు లేకపోవటంవలన ఇబ్బంది కలుగుతోంది అని శ్రీ రాజు ఉదాహరణలిస్తూ వివరించారు. అట్టి పరిస్థితులలో ఆర్. టి. సి. తనపై ఆరోపణలు రాగల ప్రమాదానికి కూడా సిద్ధపడి పర్మిషనులను నడిపేశాడు అని శ్రీ రాజు చెప్పారు.

చెకింగ్ ఇన్‌స్పెక్టరుల పేరున రూట్ ఇన్‌స్పెక్టరులుగా మార్చే స్వాధికారంలో కూడా ఆర్.టి.సి.కి అధికారం లేదనీ, ప్రభుత్వం ఆమోదానికి పంపవలసి వచ్చిందనీ, అందువలన ఎంతో జాగు అవటం అందరికీ విదితం అయినదే అని శ్రీ రాజు పేర్కొన్నారు.

సభలో వున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వంక తిరిగి, ఆర్. టి. సి. జాతీయం చేయబడినసంస్థ అనే విషయం అది పొరుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. మిగతా వారు లాభార్జనకోసం నిర్వహించేవారు. అందుచేత ఆర్. టి. సి.కి రోడ్డురవాణా అథారిటీ అరుపు పడలించి కొంత స్వేచ్ఛ ఇవ్వాలనీ, తద్వారా బాగా సమర్థవంతంగా వ్యవహరించేటకు వీలుకల్గించాలని ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

—:o:—

# రొడీషియా సమస్యపై గట్టి చర్యలు అవసరం

## బ్రిటన్‌కు స్వరణ్ సింగ్ విజ్ఞప్తి

లండన్, సెప్టెంబరు 8 :

రొడీషియా సమస్య సత్వర పరిష్కారానికి బ్రిటన్ దృఢంగా ప్రయత్నం చేయాలని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు కోరారు.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం చూడవలసిన భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగిస్తూ, రొడీషియా సమస్యతో కోట్లాది ఆఫ్రికన్‌ల భవిష్యం వున్నదని, యిది మానవాళికే ముఖ్య సమస్య అని అన్నారు.

రొడీషియా సమస్య పరిష్కారానికి భారత దేశం ఏ మార్గం సూచించటంలేదని శ్రీ సింగ్ చెబుతూ, కామన్వెల్త్ రాజ్యాలన్నీ కలసి పరిష్కారమార్గాన్ని సూచించాలని పేర్కొన్నారు.

రొడీషియా సమస్య సత్వర పరిష్కారంలోనే ఆఫ్రికాఖండం శాంతియుతంగా మనుగడసాగిస్తుందాలేక రక్తపాతంతోనే వుంటుందా అనే ప్రశ్నకు సమాధానం కలదు. రొడీషియా సమస్య పరిష్కారానికి యుద్ధప్రాతిపదికపై కృషిజరగాలి. ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ఫలానా తేదీకి సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో కృషిచేసి, అవసరమైతే యీ సమస్య పరిష్కారానికి బలప్రయోగానికైనా బ్రిటన్ వెనుదీయరాదు అని భారత విదేశాంగమంత్రి పేర్కొన్నారు.

రొడీషియాలోగల 2 లక్షలమంది బ్రిటిషర్లు తమ యిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తుంటే బ్రిటన్ ఏమీ చేయలేక విచ్ఛుకుండటం విచారకరం. వారు ఏమి చేసినా బలప్రయోగం జరుగనే హామీ ముందుగానే

## బోర్నియోలో కమ్యూనిసుల ఏరివేత

### మలేసియా ఇండోనిసియాల అంగీకారం

కౌలాలంపూర్, సెప్టెంబరు 8 : ఇండోనిసియా, మలేసియాదేశాల సరిహద్దప్రాంతం బోర్నియోలో విద్రోహకార్యలు కొనసాగిస్తున్న కమ్యూనిస్టుశక్తులను తుడిచిపెయటంలో, ఒకరి కొకరు సహకరించుకోవాలని యిక్కడ సమావేశమైన రెండుదేశాల ప్రతినిధివర్గాలు నేడ నిశ్చయించాయి.

రెండు దేశాల ప్రతినిధివర్గాలు రక్షణ, భద్రతాంశాలపై చర్చలు కొనసాగిస్తున్నాయి. సరిహద్దులో కమ్యూనిస్టు గెరిల్లాచర్యలు అరికట్టేందుకు ఒకరి ప్రాంతంలో మరొకరు పరస్పరం మూడు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని నిశ్చయించారు.

కర్నల్ ప్రొడ్జోడిసెనో నాయకత్వంలో గత ఆదివారంనాడు వచ్చిన ఇండోనిసియా ప్రతినిధివర్గం మలేసియా అధికారులతో సంగతివారంనాడు చర్చలు ప్రారంభించింది.

ఆ తరువాత కర్నల్ ప్రొడ్జోడిసెనో ప్రసంగిస్తూ, రెండు దేశాలకు కమ్యూనిజం రూపా రణ శత్రువులని పేర్కొన్నారు.

వచ్చేవారం జనరల్ సుహార్తో, సరీమణి నాయకత్వంలో ఇండోనిసియా నుండి 20 మంది సభ్యులుగల ప్రతినిధివర్గం లుక్కడకు రాగలదని అనుకొంటున్నారు.


అనుక్షణం ఆనందాన్నిస్తూ చిరకాలం మన్నే రేడియోలు



సాన్యో (జపాను) 10 ట్రాన్సిస్టర్లు 3 బ్యాండ్లు Trans Continental



సాన్యో (జపాను) 8 ట్రాన్సిస్టర్లు 3 బ్యాండ్లు 2 స్పీకర్లు కలవి. ట్రాన్సిస్టర్లలోకెల్లా అతి తక్కువ బ్యాటరీ ఖర్చు.

ఇంకా 70 రకాల మంచి రేడియోలకు

మూర్తి & కో

బీసెంటురోడ్డు, విజయవాడ-2.

విన్నారా? మా సాన్యో మీడియం వేవ్ రేడియోలో సిలోను కూడా వినవచ్చును. మీ జపాను ట్రాన్సిస్టర్లు స్పెక్టరీ ట్

## గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. నిజశ్రావణ బ: నవమి
1966 సం. సెప్టెంబరు 9 శుక్రవా
శుక్ర. నవమి: సా. 6.46, మృగశిర:ను. 11.2,
వర్జ్యం: సా. 7.13 మొదలు 8.47 వరకు.

1966 సం. సెప్టెంబరు 10 శనివారం
శని. దశమి: సా. 5.10, ఆర్ద్ర: ప. 10.26
వర్జ్యం: రా. 9.45 మొదలు 11.15 వరకు.

# ఆంధ్రపత్రిక

ఒరులేయని యొవరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. నిజశ్రావణ బ. నవమి
శుక్రవారం

## రాష్ట్ర కిరాణా వర్తకుల విజ్ఞప్తి

—:o:—

ఆంధ్రప్రదేశ్ కిరాణా వర్తకుల మహాసభ ఇటీవల విజయవాడలో జరిగింది. ఈ మహాసభలో వర్తకులకు సంబంధించిన అనేక సమస్యలతోపాటు ఆహార కల్తీ నిరోధక చట్టం వల్ల వర్తకులు పడుతున్న ఇబ్బందులను గురించి ప్రధానంగా చర్చించడం, తీర్మానం చేయడం జరిగి వుంది.

ఈ తీర్మానములోను, ఈ మహాసభ సందర్భంగా వర్తక ప్రముఖులు ఇచ్చిన ఉపన్యాసాలలోను, ఈ కల్తీ వ్యవహార విషయమై కిరాణా వర్తక సంఘం వారి అభిప్రాయమేమిటో స్పష్టంగా విదితం అవుతున్నది. 1954 లో భారత ప్రభుత్వం రూపొందించివున్న ఆహార పదార్థాల కల్తీ చట్టం ప్రధానాశయాల నన్నిటిని కిరాణా వర్తక సంఘంవారు ఆమోదిస్తూనే వున్నారు. అయితే ఆ చట్టంలో చేయబడిన నియమ నిబంధనల విషయంలోనూ, ఆ చట్టంక్రింద చేయబడిన నిబంధనలు, వాటిని అమలు పరుస్తున్న పద్ధతుల విషయంలోమాత్రమే కొన్ని ఫిర్యాదులు చేస్తున్నారు. ఒక చట్టం వలన ఎవరు ఇబ్బందులు పడుతున్నారో వారికి, అందులో వున్న లోపాలు తెలిసినట్లుగా మరొకరికి తెలియవు పైగా వర్తక వ్యవహారాలలో నిమగ్నులైన అనుభవజ్ఞులు "ఇందులో ఈ లోపాలు వున్నాయి, వీనివలన అమాయకులకు ఇబ్బందులు, బాధలు తిటస్థ మవుతున్నాయి" అని చెప్పినప్పుడు ప్రభుత్వం వారు వానిని పాటించి, ఆ లోపాలను సవరించుకోవడం ప్రజాస్వామ్య ధర్మ నిర్వహణలో అతి ప్రధానమైన విషయం. ప్రజాస్వామ్యంలో బహుచట్టాలు ఈ విధమైన అనుభవ విశేషం చేతనే సవరింప బడుతూ వుండటం వుంది.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కిరాణా వర్తక మహాసభ వారు ఈ విషయంలో చక్కని సూచన చేసి వున్నారు. ఆహార పదార్థాలలో కల్తీని నిరోధించడం ప్రధానమైన విషయం అందుకు కల్తీ నిరోధకచట్టం సక్రమంగా అమలు జరగాలి. అమాయకులైన వర్తకులకు తగు రక్షణ వుండాలి. ఇటువంటివే అయిన ఇతర సమస్యలు కూడా వుంటాయి ఈ అన్నిటిని గూర్చిన్ని పరిశీలన చేసి తగు సిఫార్సులు చేయడానికి గాను ఆంధ్రప్రదేశ్ ఆహార కల్తీ నిరోధక సదస్సును జరిపించడం యోగ్యమని వారు ఒక తీర్మానం చేశారు

ఈ తీర్మానం అన్నివిధాలుగాను సరసముగావుంది. ఎందుచేతనంటే, ఈ సదస్సు ఎట్లాజరపాలో, దానికి ఎవరెవరిని ప్రతినిధులుగా పిలవాలో ఈ మహాసభ వారుఆతీర్మానంలోనే పేర్కొనడం వలన ఆ తీర్మానానికి ఆర్జ్యవయును, అత్యధికమైన ఔచిత్యమును సంప్రాప్తం అవుతున్నాయి ఈ సదస్సును వీరు ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ అధ్యక్షతను జరగాలి అంటున్నారు. ఆ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక, న్యాయ, ఆరోగ్యశాఖల ప్రతినిధులు, ఉత్పత్తిదారులు, వర్తకులు, ప్రజా ప్రతినిధులు అందులో పాల్గొనాలి అంటున్నారు. ఏదో దేశంలో వున్న చట్టాల నమూనాలో చట్టాలు తయారుచేసేకన్నా ఈ విధంగా స్థానిక సమస్యలను ఎరిగి, వానికి సంబంధించిన శాసనాలను గురించిన యోచనలను ఒక వేళ అంతకుముందే ఆ శాసనాలు వుంటే, వానిలో సవరణలు చేసే యోచనను చేయడం యోగ్యతగా తోస్తున్నది.

అంతేగాక ఈ కల్తీ నిరోధక చట్టాలను అమలు పరచడంలో జరిగే లోపాలను గురించి ప్రభుత్వం పట్టించుకొన్నట్లు తోచదు ఆ లోపాలను గురించి చెప్పనవసరం లేదు మన దేశంలోనే గాక ఇతర దేశాలలో కూడా ఇటువంటి చట్టాలు వున్నారు అధికారులచేత దుర్వినియోగం చేయబడటం వుంది. ఇట్లా కల్తీలు జరగవనీ, వ్యాపారులు కొందరు దోషం చేయరని కాదు. విజయవాడ సభలో ఈ విషయం కూడా గుర్తింపబడింది. అయితే జరిగే దోషం ఎక్కడ వుంటుంది అంటే అంతా దోషులే,అంతా తప్పులు చేసే వారే అనే పద్ధతిలో ఆలోచనజరగడంలో వుంటుంది ఈ రకమైన ఆలోచనను నివారించుకోనని పక్షంలో, ఈచట్టం సరిగా అమలు జరగదు ఆ చట్టం దుర్వినియోగం కాకనుతప్పదు. చట్టం దుర్వినియోగం అవుతూ వుండడంలో వున్న ప్రమాదాన్ని గురించి వేరుగా చెప్పనవసరం లేదు. అందువల్ల శాసన ధర్మంలో ప్రజలకు విశ్వాసం సడలిపోతుంది. అది ప్రమాదభూయిష్టమైన పరిస్థితి.

కల్తీపద్ధతులు ఒక భారత దేశంలోనే లేవు. ప్రపంచంలో ప్రతి దేశంలో ఇటువంటిచట్టాలు వున్నాయి అనగా ఇది మానవ సంబంధమైన లక్షణం అలవాటు వంటిది. దీన్ని మార్చాలి అందుకు ప్రజాస్వామ్య ధర్మం అధికంగా నైతికవిశిష్టమైంది కావాలి. నాయకులైనవారు ప్రజలకు ఆదర్శప్రాయమైన నీతివర్తనం పెట్టుకొని నడుచుకోగలిగినవారు ఇటువంటి దోషాలు, ఇంకా ఇతరమైన అపచారాలు చాలావరకు తీరిపోగలఅవకాశం లభిస్తుంది. చట్టం అన్నది ఇప్పటి సహాయకారిమాత్రమేఅవుతుంది అంతే కాని ఇటువంటి నైసర్గిక దోషాలు వర్తకులను ముఖాలకు గుడ్డలు కప్పి, జేడీలు వేసి వీధులలో వూరేగించి నందువల్ల, వుండి వుండి హఠాత్తుగాదాడులు చేయడంవల్ల పరిష్కారం కావు అనలు ఇటువంటి వూరేగింపు పద్ధతులు దేశంలో ఏ శాసనం ప్రకారం అపరిధ బడుతున్నదీ కూడా తెలియకుండా వుంది. ఇంతకిన్నా అధికారంలో వున్నవారు, అధికారాన్ని అమలు పరచుతున్నవారు, మహాత్మా గాంధి అన్నట్లు నైతిక ప్రవృత్తి కలిగి వ్యవహరించే పక్షంలో దేశంలో ప్రజాజీవితం ఎంతో బాగు పడుతుంది.

ప్రభుత్వం వారు సహకార రంగాన్ని ప్రోత్సహిస్తూ, సామాన్య వ్యాపారంపై చిన్నకన్ను వేస్తున్నారు. ఇప్పుడు ప్రత్యక్షంగా కూడా ప్రభుత్వం వారు వ్యాపార రంగంలో ప్రవేశించడం జరుగుతున్నది. అందువల్ల పరిస్థితులు ఎంత మాత్రం బాగుపడటం లేదు. బియ్యం వ్యవహారం తీసుకు చూస్తే ఈ విషయం విదితం అవుతుంది ఇప్పట ఎవ్వరు ఏమిమాట్లాడినా "చూస్తామనే వారేగాని చూశాము" అంటున్న వారు కన్పించడం లేదు. మరి సహకారరంగం వ్యవహారం చెప్పనే అవసరం లేదు అప్పట వున్నన్ని అవక తవకలు ప్రపంచంలో మరి ఎప్పటవుండివు. ఇది మామూలు వర్తకులను సమర్థించడానికి చెప్పుతున్న విషయం కాదు. సామాన్య వ్యాపారుల కష్ట నిష్ఠూరాలను ఆలోచించి వారు విజయవాడ సభలో చేసిన వుచితమైన సలహాలను పాటించి వారు ఇప్పుడువడుతున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేయడం ఆవశ్యకమని మాత్రమే ఇప్పట చెప్పదలచుకునే విషయం.

—:o:—

న్యూఢిల్లీ సెప్టెంబర్ 8 : జమ్మూ కాశ్మీర్ జాతీయ మహాసభకు 'నాలి' ఎన్నికల గుర్తుగా కేటాయించబడిందని ఎన్నికల సంఘం ప్రకటించింది.

# ఆఫ్రికా సమస్యలు: నైరేరీ

ఆఫ్రికారాజ్యాలు కోలుతున్నదీ, కోరుకుంటున్నదీ ఇప్పుడు రెండే విషయాలు. ఆఫ్రికా నాయకుల లక్ష్యాలు అవే!

(1) ప్రచ్ఛన్న యుద్ధంలో తటస్థం ఉండటం, (2) ఆఫ్రికాలో ఐకమత్యం సాధించడం. ఈ రెండు లక్ష్యాలకు ప్రస్తుత మైన ప్రతినిధి ఇప్పుడు ఆఫ్రికాలో ఒక వ్యక్తే కన్పిస్తున్నాడు. ఆయన టాంజానియా అధ్యక్షుడు, జూలియస్ నైరేరీ.

అధ్యక్షుడు నైరేరీ పట్టి రాజకీయవేత్త మాత్రమే కాదు. తాత్వికుడు. పాశ్చాత్య దేశాలవారు ఆయన్ను కమ్యూనిస్టు "సానుభూతిపరుడుక్రింద," సహాయాత్రికుడుక్రింద పరిగణిస్తున్నారు. ఆయన్ను సరిగ్గా అర్థం చేసుకోలు. ఆయన్ను గురించి సరిగ్గా చెప్పరు. మొన్న జూన్‌లో టాంగనీకా నేషనల్ యూనియన్ కార్యవర్గం సమావేశంలో మాట్లాడుతూ టాంజానియాను గురించి, తన్ను గురించి పాశ్చాత్య దేశాలలో ఇట్లా విపరీతమైన అభిప్రాయాలు వ్యాపిస్తూ ఉండటానికి కారణం ఏమో ఆయన వివరించి ఉన్నారు.

ఆయన అప్పుడు చెప్పిన మాటలయొక్క అర్థం యీ విధంగా ఉంది. ఆఫ్రికాను నిన్న మొన్నటిదాకా పాశ్చాత్య రాజ్యాలవారు పరిపాలించివున్నారు. ఆ వలస ఆధిపత్యాలు చెల్లుతూ వున్న రోజుల్లో టాంజానియాను సమాజంగా వారు పాశ్చాత్య రాజ్యమండలిలో భాగంగా చేసుకుంటూ వచ్చారు. మరి స్వాతంత్ర్యాన్ని సముపార్జించు కుంటున్నప్పుడు టాంజానియా పాశ్చాత్య రాజ్యాలకు దూరం కావలసి వచ్చింది. ఆ తర్వాత సర్వాధికారాలుగల స్వతంత్ర రాజ్యం అయిన తర్వాత, అందుకు తగినట్లు స్వతంత్రంగా వ్యవహరించ వలసిన అవసరం అంటూ ఏర్పడిన తర్వాత యీ పాశ్చాత్య రాజ్య మండలలనికి మరికొంత దూరం దూరంగా మెసలవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ దూరం పోవడం అంటే కమ్యూనిస్టు రాజ్య మండలంలో చేరడం కాదు. విబంధ పద్ధతిని అవలంబించడం.

ఆఫ్రికాకు సంబంధించినంతవరకు ఇది అత్యంత ప్రధానమైన విషయం. ఈ విషయాన్ని ఇటు పాశ్చాత్య రాజ్యాలలో గాని, అటు కమ్యూనిస్టు రాజ్యాలలో గాని అట్టే మంది గ్రహిస్తూ ఉన్న దోరణి మాత్రం ఎచ్చటా కనిపించడం లేదు.

నిరుడు ప్రధాని చౌ— ఎన్ — లై టాంజానియాకు వచ్చారు. దారెస్సలామ్‌లో ఆయనకు ప్రభుత్వపు విందు జరిగింది. అధ్యక్షుడు నైరేరీ ఆ విందులో మాట్లాడారు. చౌ — ఎన్ — లైకు ఈ మాటలుముఖాన కొట్టినట్టు చెప్పారు. "మా సిద్ధాంతాలు గాని మా దేశంగాని, మా స్వాతంత్ర్యంగాని అమ్ముకోనే పెట్టుబడి వరుకుల వంటివి కావు." ఇట్లా బిర్మొగమాటంగా చౌ—ఎన్‌లైకు వున్న విషయాన్ని వున్నట్లుగా చెప్పిన ఆఫ్రికా నాయకుడు ఇంకొకరు కన్పించరు. ఇంకో ఆఫ్రికా నాయకుడు ఒక కమ్యూనిస్టు నాయకుణ్ణి నుంచో పెట్టి ఈ విధంగా "జాగ్రత్త" అని చెప్పిందిలేదు. ఒక్క నైరేరీయే ఆ పని చేశారు.

అయినా బ్రిటిష్ పత్రికలు అమెరికన్ పత్రికలు ఆయనమగురించి పరిగ్గా వ్రాయవు. "సహయాత్రికుడు" అంటాయి. ఈ జాబ్దం ఒక్క పత్రికలకు మాత్రమే పట్టలేదు. కొంత మంది దవుత్య ప్రతినిధులకు కూడా పట్టివుంది. వారు ఆయనకు ఇంకా కమ్యూనిస్టుల మత్తు వదలలేదనీ, టాంజానియాలో కమ్యూనిస్టు ప్రాభవం చెల్లనిస్తూ ఉన్నాడని అంటూ ఉంటారు.

ఇది అంతా చూచే నైరేరీ తమ దేశాన్ని పాశ్చాత్య రాజ్యాల వాళ్లు ఆ విధంగా భావిస్తూ ఉండటానికి ఏమి కారణం వచ్చి పడిందో వివరించారు. "ఇప్పుడు పాశ్చాత్య రాజ్యాలకు వారు అనుకుంటున్న పద్ధతిలో మన అండ లభించడం లేదు. వారికి ఇదే అవసమ్మకం అయిపోయింది. ఆ అవసమ్మకంలోంచి యుక్తి సహం కాని యీ పిచ్చి ఆలోచన, పనికిమాలిన అభిప్రాయం పుట్టుకు వచ్చాయి. మనంవారికి అమిత్రులం అన్న భావం ఏర్పడిపోయింది. మన స్వతంత్రులం అన్న విషయం వారికి ఇంకా అలవాటు కాలేదు. ఈ స్థితికి వారు సర్దుబాటు కాలేక పోతున్నారు. మన స్నేహం లోని నిజాయితీని, గ్రహించలేక పోతున్నారు. మన నిర్ణయాలలోని స్వాతంత్ర్యాన్ని భరించలేక పోతున్నారు.

ఇట్లా ఆయన ఉన్న విషయాలను దాయడంలేదు. టాంజానియా చాలా కాలం వలసగా ఉంది. వలస అధిపతుల బాధలను అనుభవించింది. టాంజానియాలో కొంత మంది ఆ విషయం మరచి పోలేక పోతున్నారు. వారు పాశ్చాత్య రాజ్యాలను తెగడుతూ ఉంటారు. పత్రికలు గూడా అదే పని చేస్తూ ఉంటాయి. ఇదు మూలంగా "సామ్రాజ్య వాదయొక్క ఇతర స్వరూపాలను, ఇతర సామ్రాజ్య వాదులను మనం గ్రహించలేని త్రాభలం అయిపోయినట్టు" ఒక విచిత్ర భావం పాశ్చాత్య దేశాలలో వ్యాప్తంలోకి వస్తున్నదని నైరేరీ అంటారు.

అంతేగాక, కొంత ప్రబుద్ధులు ఉంటారు. వారిలో ఒకరకమైన అభిప్రాయం బలిసి ఉంటుంది. బ్రిటిష్ వారు, అమెరికావారు ఏమి చెబితే, ఆ చెప్పిన దానివల్ల కాదనడం వ్యతిరేకించడం వారి పద్ధతి. ఈ పద్ధతిని అనుసరించడం మూలంగా తాము దేశం యొక్క గౌరవాన్ని, ప్రతిష్ఠను, స్వాతంత్ర్యాన్ని కాపాడుతూవున్నాయనుకుంటూ వుంటారు. నైరేరీకి ఇటువంటి వాళ్ల సంగతి కూడా తెలుసు. వారిని ఆయన గట్టిగా ఖండిస్తూ ఉన్నారు "ఈ రకమైన దానివిపరీతభావ ప్రవంచాన్ని మనం ఎదుర్కొని ప్రతిఘటించవలసి వుంటుంది. అసలు ఈ రకమైన మనస్తత్వాన్ని విదిలించుకొని బయటపడితేనేగాని, మనం సరియైన జాతిగా పైకిరాము. మన మనస్సులు పక్షం అయినట్లు కాదు" అన్నారు.

ఇంతకంటే తన వద్దతిని ఏ నాయకుడు స్పష్టంగా చెప్పగల్గుతాడు! ఇప్పుడు ఆయన చెబుతున్నఈ మాటలలో క్రొత్త యేమీలేదు. ఆదినుంచి ఆయన స్వతంత్ర అభిప్రాయాలు కల్గివున్నవాడని తెలిసిన విషయమే. ఇది ఇట్లా అని తెలిసి కూడా పాశ్చాత్య రాజ్యాలు ఆయన్ను అపార్థం చేసుకుంటూ వున్నాయి. బహుశా ఈ రాజ్యాలు ఆయన్ను శ్వేతజాతులకు వూర్తిగా వ్యతిరేకి అని, జాత్యహంకారవాది అని అన్నాయి. మరి 1964 లో ఆయన ఏమి చేశాం? చూస్తే, ఇది పట్టి అవవాదు అని తేలిపోతుంది. ఆ సంవత్సరంలో టాంజానియాలోని పౌర సిబ్బందినుంచి తెల్లవాళ్లను తగ్గించి, ఆఫ్రికావారికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అదో ఉద్యమం అయిపోయింది. నైరేరీ ఆ పని జరగనీయలేదు. తన రాజకీయ ప్రతిష్ఠను, పలుకుబడిని, భవిష్యత్తును త్రాసులోపెట్టి ఆ ఉద్యమాన్ని నిరసించారు. నిషేధించారు. 1965 లో కొంతమంది చైనా ఇంజనీర్లు, సాంకేతికులు దారెస్సలాంలో కన్పించారు. అయితే నైరేరీ కమ్యూనిస్టు అయిపోయినవాడన్నారు.ఒకసారిఆయన పెకింగ్‌కు వెళ్లి వచ్చారు. అంతే, ఆయన కమ్యూనిజాన్ని చేరలేసున్నాడన్నారు. చైనాకు వెళ్లింది ఒక్కసారి, మరి లండన్‌కు ఎన్నిసార్లు వెళ్లారు. ఎన్నిసార్లు వచ్చారు. ఇరవైసార్లు వెళ్లవచ్చివుం రారు. పెకింగ్‌లో నిమిషాలు గడిపి, పారిస్‌లో, బాన్‌లో, వాషింగ్టన్‌లో, లండన్‌లో రోజులు గడిపారు. ఆయన సలహాదార్లు ఎవరు? ఆయన ప్రభుత్వంలో సిబ్బంది ఎవరు? ఆయన సైన్యానికి శిక్షణ ఇచ్చేది ఎవరు? అంతా పాశ్చాత్యులు. అమెరికావారి శాంతి దళాలు కూడా టాంజానియాలో పని చేస్తూ వున్నాయి.

ఇప్పుడు నైరేరీను గురించి ఇష్టం వచ్చినటుమాట్లాడ్డంవల్ల నష్టం కల్గేది పాశ్చాత్య రాజ్యాలకేగాని, ఆయనకుకాదు. అధ్యక్షుడు నైరేరీ కాథలిక్కు. మతాన్ని ఆచరించే విశ్వాసి. ఈ మాటలు వింటూవుంటే ఆయనకు కష్టం కల్గుతూ వుంటుంది. ఇంతకంటే ఇచ్చట చెప్పవలసిన విషయం ఇంకొకటి వుంది. నైరేరీ వంటి మర్యాదస్థులయిన నాయకులను ఇట్లా ఆడిపోయడం వలన ఆఫ్రికా ప్రజలలో పాశ్చాత్య రాజ్యాలకు వున్న మన్నన కూడా పోతున్నది. జాంబియా వున్నది. జాంబియా నాయకుడు కెన్నెత్ కువాండా వున్నారు. ఆయన ప్రజలు వున్నారు. వారియందు నైరేరీకు అమితమైన మన్నన. వారి భావములిచ్చట ఈయనయందు చొచ్చుకొని వున్నాయి. నైరేరీను ఏమైనప్పటికీ, ఆ జాంబియా వారికి తమల్ని అన్నట్టే వుంటుంది. మరి జాంబియా వ్యవహారం, రొడీషియా మూలంగా అఖిల ఆఫ్రికాకు ప్రధానమైన విషయం అయిపోయింది.

ఇది ఆఫ్రికన్‌లకు పరీక్షా విషయం. ముఖ్యంగా నైరేరీకు. పాశ్చాత్య రాజ్యాలవారు, ముఖ్యంగా అమెరికా బ్రిటన్‌లు, ప్రజాస్వామ్యవాదాన్ని గురించి చెబుతున్న కబుర్లు నిజాయితీతో మనస్ఫూర్తిగా చెబుతున్నవేనా? లేకపోతే పట్టి కబుర్లు, నటనలవేనా? తాను పైకి ఈ మాటలు చెబుతూ మనస్సులో రహస్యంగా ఇంకా శ్వేత జాత్యహంకారాన్ని ఆధిత్యాన్ని అంటిపెట్టుకునే వుంటున్నారా?

రొడీషియా సమస్యపై నైరేరీ చెప్పిన మాటలు ఇచ్చట గమనించ దగివున్నాయా? ఆయన గట్టిమనిషి. రాజకీయాలలో పట్టిరాజకీయాలుగా పాటించరుకాని సిద్ధాంతాలుపెట్టుకొని, ఆసిద్ధాంతాలకు రాజకీయాలకు ముడిలగింపు చేస్తారు. ఆ సిద్ధాంతాలు లేక ఆయన రాజకీయాలేలేవు. తన దేశం యొక్క స్వాతంత్ర్యంకోసం పోరాటం సాగిస్తూవున్న రోజుల్లో ఆయన కరదుకట్టిన, జాతీయవాదిగా వుంటూ వచ్చినప్పటికీ, అఖిల ఆఫ్రికా ఐకమత్యం అన్నది అప్పుడు కూడా ఆయనకు ప్రధానమైన విషయమే అయివుంది. ఆ పోరాటం సాగిస్తూ వున్న రోజుల్లోనే ఆయన "అఖిల ఆఫ్రికా ఐకమత్యం అన్నది ప్రధానమైన విషయం కాకపోయినట్లయితే, మన జాతీయ వాదంవృథా., ప్రమాద భూయిష్టం, వెర్రి విషయం" అని అని వున్నారు.

దీని అర్థం ఇది. రొడీషియాలో 40 లక్షల మంది ఆఫ్రికన్‌లు వున్నారు. ఆ ఆఫ్రికన్‌ల యోగక్షేమాల బాధ్యత అంతా వారి ఒక్కరికే గాక, తక్కిన ఆఫ్రికన్‌లు అందరిదీను, అట్లా అని అంతా అంగీకరించాలి. నిరుడు జరిగిన కామన్‌వెల్త్ రాజ్యాల సమావేశం,అప్పుడు జారీ చేయబడిన సంయుక్త ప్రకటనమీద సంతకం పెట్టడానికి ఆయన నిరాకరించారు. అందుకు కారణంవుంది. రొడీషియాల అధిక సంఖ్యాకుల పరిపాలనను బ్రిటన్ కట్టు పడుతున్నదన్న విశ్వాసం అయనకు కుదరలేదు. నిరుడు స్మిత్ ప్రభుత్వం స్వతంత్రతను ప్రకటించినప్పటినుంచి, రొడీషియాలోని ఆఫ్రికన్‌ల పట్ల బ్రిటన్ తన ధర్మాన్ని, బాధ్యతను పాలించడానికి సంసిద్ధం కావడంలేదని నైరేరీకు నమ్మకం కల్గిపోయింది. ఆఫ్రికా రాజ్యాల ఐకమత్య సంస్థ 1965 డిసెంబరులో సమావేశమై, స్మిత్ యొక్క తిరుగుబాటును కనుక అణిచివేయని పక్షంలో, బ్రిటన్‌తో దవుత్య సంబంధాలను త్రెంచి వేసుకొనాలని అన్ని ఆఫ్రికా రాజ్యాలను కోరినప్పుడు, ఆఫ్రికాలో కామన్‌వెల్త్ సభ్యులలోనైరేరీ, ఎన్‌క్రుమాలు మాత్రమే ఆ ఆదేశాన్ని పాటించారు. బ్రిటన్‌తో తెగ తెంపులు చేసుకున్నారు.

ఇట్లా సిద్ధాంతంమీద, నిజాయితీ మీద నిలబడటం వలన టాంజానియా చాలా కష్టనష్టాలకు గురికావలసి వచ్చింది. బ్రిటిష్ దవుత్య సంబంధాలు త్రెంచుకోగానే ఆ దేశం ఇమ్మని వున్న సహాయం నిల్చిపోయింది. పడ్డి లేకుండా టాంజానియాకు 75 లక్షల పౌనులు అప్పుగా ఇవ్వాలని ఆ రోజుల్లో బ్రిటన్ సంకల్పించి ఉంది. ఈ దవుత్య సంబంధాలు విచ్ఛిత్తితో ఆ ఋణం కూడా ఆపివేయ బడింది. టాంజానియాలో తూర్పు జర్మనీ ఒక కాన్సులేటును నైరేరీ నెలకొల్పుకో నిచ్చారు. అందువల్ల పశ్చిమ జర్మనీ టాంజానియాకు ఇమ్మని ఉన్న సహాయాన్ని బంద్ చేసింది. 1964 లో టాంగనీకా, జాంజిబార్‌లు కలిసి టాంజానియాగా ఏర్పడ్డాయి. ఈ ఏర్పాటు వలన టాంగనీకా ఇరుకున పడక తప్పని పరిస్థితి ఉంది. అయితే, ఆఫ్రికా దేశపు వ్యవహారంలో ఇతర దేశాల జోక్యం అంటూ లేకుండా చేయాలంటే జాంజిబార్‌ను కలుపుకొనక తప్పలేదు. గెరిల్లాలకు రక్షణ ఇవ్వడం, ప్రవాస జాతీయ వాదులకు ఆశ్రయం ఇవ్వడం మొదలైన టాంజానియాకు సుఖతరమైన విషయాలు కాదు. కాని అఖిల ఆఫ్రికా ఏకీకరణ సిద్ధాంతరం దృష్ట్యా, ఆఫ్రికా నుంచి వలస తత్వాన్ని వెడల పడవ ఉన్న అవశ్యకత దృష్ట్యా నైరేరీ యీ పనులు చేయక తప్పలేదు. చేశారు.

నైరేరీ ఇంకా కొన్ని గొప్పపనులుచేశారు. టాంజానియాలో అవినీతి అంతగా లేదంటే అందుకు ఆయన కారణం. దుబారాలేదంటే అందుకు ఆయన కారణం. బంధు ప్రీతుత్వము, ఆశ్రిత పక్షపాతము కన్పించకుంటే, అందుకు ఆయన కారణం, తక్కిన ఆఫ్రికా దేశాలన్నింటి కంటే టాంజానియా ఇట్లు మిగిలి ఉంటున్నది. దేశంలో మన్నన పరిపాలనకు ఏకపక్ష రాజ్యం ధర్మం అవసరమని నమ్మిన వాడైన కూడా, ఆఫ్రికా నాయకులలో ఆయన ఒక్కడే ఆ ఏకపక్ష రాజ్యాంగ ధర్మంలో కూడా ప్రజాస్వామ్య ధర్మాన్ని ఆచరిస్తున్నారు. నిరుడు టాంజానియా ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఎన్నికలకు విలబడిన వారంతా ఏక పక్షం వారే. అయితే నైరేరీ అప్పుడు ప్రత్యామ్నాయపు అభ్యర్థులను కూడా నిలబెట్టారు. ప్రజలు తమఇష్టం వచ్చిన వారికి వోటు చేయవచ్చు నన్నారు. ప్రజలు అట్లాగే వోటు చేశారు. ఆ ఎన్నికలలో ఎంతో మంది మంత్రులు, పార్లమెంటుల సభ్యులుగా ఉంటూ ఉన్నవారు ఎంత మందో వోడిపోయారు.

ఇప్పుడు నైరేరీను పాశ్చాత్య రాజ్య వ్యతిరేకి అంటామా? పాశ్చాత్య రాజ్య అనుకూలుడంటామా? కమ్యూనిస్టు రాజ్య వ్యతిరేకి అంటామా? ఏమి అనడానికిలేదు. ఆయన ఎవ్వరికీ వ్యతిరేకి కాదు. ఎవ్వరికీ అనుకూలుడుకాదు. ఆయన కొన్ని సిద్ధాంతాలను పెట్టుకున్నారు. అవి ఏమిటి కూడా చెప్పారు. ఆయన సిద్ధాంతాల మనిషి. ఆ సిద్ధాంతాలో ఏదీ చెడ్డది కాదు. టాంజానియా యొక్క ఆఫ్రికా యొక్క శ్రేయస్సు, సంక్షేమము, ఆ సిద్ధాంతాలకు ప్రాణము. బయట ప్రపంచం వారికి మాత్ర ఆఫ్రికాను అర్థం చేసుకోవాలని ఉంటే, వారు ఆ అర్థం చేసుకోవడం నైరేరీ దగ్గర నుండి మొదలు పెట్టాలి.

—పోరమ్ వరల్డ్ ఫీచర్స్.)

## వర్తకుల హర్తాళ్

(1 వ పేజీ తరువాయి)

ల్చిన బియ్యాన్ని కూడా యీ రోజే తీసుకు పోవలసిందిగా తెలియ చెప్పుతున్నారు. ఏరోజు కారోజు కావల్సిన బియ్యాన్ని తీసుకొని పోయే పేద, మధ్యతరగతి ప్రజలు చాలమంది ఉన్నారని, రెండు రోజులు మూసివేస్తే వారికి విపరీతమైన యిబ్బంది కలుగుతుందనే దృష్టితోనే తామే ఒక రోజు హర్తాల్ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వారు చెప్పుతున్నారు.

బియ్యం అయితే అలా రేపటికి కావలసినవి కూడా ఏదో ఒక విధంగా యీ రోజే తీసుకు పోవచ్చుగాని భోజనం విషయంలో రేపటికి అవసరమైన భోజనం కూడా యీ రోజే చేయటం సాధ్యం కాదు కదా అని హోటల్ భోజనం మీద ఆధారపడేవారు చెపుతున్నారు.

భోజనం అయినా ఒక రోజు మానేయగలం గాని కాఫీ ఎలా మానటం అని కొందరు కాఫీగత ప్రాణులు ఆందోళన పడుతున్నారు.

ఈ రోజు పట్టణం అంతా నిర్జీవంగా కనిపించింది.

పాలవర్తకులు, కూరగాయల వర్తకులు, పండ్ల వర్తకులు యీ రోజు యీ హర్తాల్‌లో పాల్గొనలేదు.

గుడ్డల షాపులు, మందుల షాపులుమూసి వేయబడ్డాయి.

బట్టల షాపులు మూసివేయబడ్డా కట్ పీసెస్ షాపులు మాత్రం తెరచే ఉన్నాయి. టైలరు షాపులు పని చేస్తూనే ఉన్నాయి. రేడియో షాపులు, స్వీట్సు దుకాణాలు, జేకరీలు తెరచే ఉన్నాయి.

ఫ్యాన్సీ దుకాణాలు, ఎలెక్ట్రిక్ సామాన్ల షాపులు మూసివేశారు. ఇనుపపు, సైపు, హార్డ్‌వేరు షాపులు మూసివేశారు.

ఎవరు వచ్చి చెప్పవలసిన అవసరంలేకుండా ఎవరి బలవంతం లేకుండా యీ రోజుహర్తాల్ ప్రశాంతంగా జరిగిపోయింది.

ప్రజలకు అంతగా యిబ్బంది కలుగ లేదనే చెప్పాలి.

ఇక రేపు కాఫీ, భోజన హోటళ్లు మూసేస్తారంటున్నారు కాబట్టి ప్రజలకు యిబ్బంది తప్పదు.

## గుంటూరులో హర్తాళ్

గుంటూరు పట్టణంలో ఈ వేళ పూర్తిగా హర్తాల్ జరిగింది. కిరాణా దుకాణాలు, బట్టల దుకాణాలు, ఆటోమొబైల్, ఫ్యాన్సీ దుకాణాలు పెద్దవైనవన్నీ మూసివేశారు.

## గుడివాడ

గుడివాడ పట్టణంలో కాఫీ హోటళ్లు మరి దుకాణాలన్నీ నేడు మూసి వేయబడ్డాయి. పళ్లు, కాయగూరల మార్కెట్లు మాత్రమే తెరచి ఉంచారు.

## భట్టిప్రోలులో

బట్టిప్రోలులో వ్యాపారస్థులందరూ ఈ వేళ హర్తాల్ జరిపినట్లు భట్టిప్రోలు వర్తక సంఘం తెలియ జేసింది.

## శ్రీ జాన్ హేచ్

# లేఖలు

### హిందీపండితులకు ట్రైనింగ్: ప్రభుత్వ వైఖరి

అయ్యా!

నేడు భారత దేశంలో ఎన్నో ప్రచార సభలు హిందీ వ్యాప్తికిగాను మిక్కిలి శ్రద్ధా సక్తులతో ప్రచారాన్ని గావిస్తున్న సంగతి అందరికీ విదితమే.

అయా సంస్థలు తమ తమ పరీక్షలను విభిన్నమైన పేర్లతో నిర్వహించుచుండుటచే, ప్రభుత్వ కార్యకలాపములలో మిక్కిలి క్రమ కలుగుచున్నందున, భారత ప్రభుత్వ విద్యా శాఖ వారు భారత దేశములోగల హిందీ ప్రచార సంస్థల నన్నింటిని గూర్చి దర్యాప్తు చేసి, వాటి పరీక్షల యొక్క పాఠ్య క్రమములను సేకరించి పరిపాలనా సౌలభ్యమునకుగాను పరీక్ష యొక్క స్టాండర్డును బట్టి కొన్ని బి. ఏ. స్థాయిగల పరీక్షలును, కొన్ని "ఇంటర్మీడియేట్" స్థాయిగల పరీక్షలుగను కొన్నింటిని, "మెట్రిక్యులేషను." స్థాయిగల పరీక్షలుగను విర్గలుంచి ఒక ఉత్తర్వు (జి.వో.) పాస్ చేసినారు.

తదనుగుణంగా 1964—65 లో హిందీ పండితులకు సీనియర్, జూనియర్ పండిత ట్రయినింగు, రిఫ్రెష్ స్కీము ప్రారంభించబడినది. సీనియర్ హిందీ పండిట్ ట్రైయినింగు గవర్నమెంటు ట్రైయినింగు కాలేజి, నెల్లూరు, హైదరాబాద్ మొదలగుచోట్ల ఉండును. జూనియర్ హిందీ పండిట్ ట్రయినింగు విజయవాడ, ఏలూరు, రాజమండ్రి మొదలగుచోట్ల ప్రయివేటు సంస్థలు లేక వ్యక్తుల యాజమాన్యములలో ఇవ్వబడి గవర్నమెంటువారి పర్యవేక్షణలో పరీక్షలు జరుగుచున్నాయి.

కేంద్ర ప్రభుత్వము వారిచే బి. ఏ. స్థాయిగల పరీక్షార్థులకు సీనియర్ పండిత ట్రయినింగునకు సీటు యిచ్చి గవర్నమెంటు ట్రైనింగు కాలేజీయందు 1964—65లో ప్రవేశ



"లేతమనసులు"లో జమున, హరనాథ్

# * చలనచిత్ర వార్తలు *

## ప్రేమలో ప్రమాదం

సుగుణ అండ్ కంపెనీ యజమాని శాంతయ్య. అతని మంచితనం కాస్తా భార్య క్షీణాక్షి మంకుతనం ముందు ఎందుకూ పనికి రాకుండా పోతూ ఉంటుంది. అందుకే అతను తమ్ముడు భాస్కర్‌ని తన కంపెనీ మేనేజరుగా నియమించుకొన్నాడు. శాంతయ్య అక్కగారి ఒక కూతురు సుగుణని కాస్తా పెళ్లాడితే అందమయిన అమ్మాయితోపాటు ఆమె ఆస్తికి కూడా అవుపాసన పట్టేయవచ్చుగదా అని భాస్కర్ ఎత్తు. కానీ, సుగుణ ఏనాడో తన చిన్ననాటి వెలిమి, వయసుకు తగిన జట్టు, మనసుకు నచ్చిన రాజును తప్ప మరెవరినీ పెళ్లాడకూడదనుకొన్నది. రాజు అంత స్థితి మంతుడు కాదు. పైగా వయసు వచ్చిన అతని గారాబు చెల్లెలు 'చంద్ర'కు ముందు పెళ్లి చేస్తేనేగాని పెళ్లాడదలచుకోలేదంటాడు. తలోగా మంచి పాంకం, బింకంగల మాయ అనే సేల్స్ గర్ల్ రాజును కవ్విస్తూ కామిస్తూ కలలుగంటూ తృప్తిమించింది. తన ప్రేమ ఫలించదని గుర్తించి మాయ—మాయ నాటకాలు ప్రారంభించింది. ఆ ప్రేమికుల మధ్య చిచ్చు రగిల్చింది. సుగుణ లేత మనసు చివుక్కుమన్నది. నిజమేనేమోనని అనుమానించింది. ఇదంతా ఆ మాయలాడి మంత్రాంగమని రాజు ఎంత నచ్చ చెప్పినా ఆమె మనసు అంగీకరించలేదు. రాజు అసలే కోపిష్టి. పిడికిలి బిగించి మాయపై ప్రతీకారం తీర్చుకోవాలని బయలుదేరాడు. అదనుకోసం చూస్తున్న భాస్కర్‌కి మంచి అవకాశం లభించింది. ఇంకేముంది ? మాయ—మాయమయింది. పోలీసులకు రిపోర్టు వెళ్లింది. సుగుణ అండ్ కంపెనీ గోడవున్స్‌లో ఏదో గోల వినిపించింది. అంతా అటు పరుగెత్తారు. వన్ మిషన్ తోంచి మాయ మృత కళేబరం బయట పడింది. నిర్ఘాంతపోయారంతా ! రసవత్తరమయిన ఈ సన్నివేశం సిటాడెల్ వారి 'ప్రేమలో ప్రమాదం' చిత్రం లోనిది. కృష్ణకుమారి, జయంతి, వాణిశ్రీ, రాధ, జ్యోతి, సూర్యకాంతం, పండరీబాయి, రావు కృష్ణ, రాజనాల, చదలవాడ కుటుంబరావు, చలం, రాజుబాబు, రావి కొండలరావు, డాక్టర్ శివరామకృష్ణయ్య, బేబీ రోహిణి, రజనీ ప్రభృతులు నటిస్తున్నారు. రచయిత : ముద్దు కృష్ణ; నిర్మాత, దర్శకుడు: జోసెఫ్ తలియత్. అంధ్రలో ఇది నవయుగ ఫిల్మ్స్ ద్వారా విడుదల అవుతుంది.

## గౌతమీ పిక్చర్స్

గౌతమీ పిక్చర్స్‌వారు ఒక చక్కని సాంఘిక చిత్రం నిర్మిస్తున్నారు. ఘంటసాల సంగీత దర్శకత్వంలో ఇటీవల నారాయణరెడ్డి వ్రాసిన మూడు గీతాలను రికార్డు చేశారు. వాటిలో రెండు పి. సుశీల, ఒకటి ఘంటసాల పాడారు. యస్. టి. రామారావు, సావిత్రి, ఆంజనీదేవి, గీతాంజలి, పద్మనాభం, ముక్కామల, మిక్కిలినేని, సత్యన్నారాయణ ముఖ్య భూమికలు పోషిస్తున్న ఈ చిత్రానికి డి.వి. చలపతిరాజు సంభాషణలో సమకూర్చారు. కథ, దర్శకత్వం : దాదామిరాసి. నిర్మాత ఎస్. రామబ్రహ్మం.

## సతీ అరుంధతి

సదరన్ మూవీటోన్ హైదరాబాద్ వారి "సతీ అరుంధతి" చిత్రం ఇంతవరకు తొమ్మిది రీళ్లకు పైగా పూర్తి అయింది. జగ్గయ్య, కాంతారావు, గుమ్మడి, నాగయ్య, ఉదయకుమార్, బాలకృష్ణ, గీతాంజలి ముఖ్య భూమికలు పోషిస్తున్నారు. దర్శకుడు : సి. ఎస్. రావు.

## పార్వతీ పరమేశ్వరులు

శ్రీ రామా పిక్చర్స్ వారు "పార్వతీ పరమేశ్వరులు" చిత్రం నిర్మిస్తున్నారు. రాజశ్రీ, కాంతారావు, శోభన్‌బాబు, హరనాథ్, కృష్ణ, రాజనాల, కోళ్ల సత్యం ప్రభృతులు నటిస్తారు." నిర్మాత, దర్శకుడు : బోళ్ల సుబ్బారావు, సంగీతం : ఎల్. వెల్లేశ్వరావు.

## అర్ధరాత్రి

హైదరాబాద్ మూవీస్ వారి ఉత్కంఠ రేకెత్తించే కుటుంబ కథా చిత్రం "అర్ధరాత్రి" శారదా స్టూడియోస్‌లో నిర్మించబడుతున్నది. జగ్గయ్య, భారతి, రాధిక, చదలవాడ కుటుంబరావు, నిర్మల ముఖ్య భూమికలు ధరిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు: పి. సాంబశివరావు.

## ఏ. కే. వేలన్ తెనుగు చిత్రం

నీటి బొట్టు అనే తమిళ చిత్రాన్ని తెనుగులోకి ఏ.కె. వేలన్ దర్శకత్వంలో అరుణాచలం స్టూడియోస్‌వారు నిర్మించుతున్నారు. దీని కథ బాలచందర్ రాశాడు. ఈ చిత్రంలో గుమ్మడి, రామకృష్ణ, రమణమూర్తి, దేవిక నటిస్తారు. సాకార్ జానకి స్థానంలో నటి దేవిక బుక్ అయింది. కొసరాజు రచన, సంగీతం చలపతిరావు.

## తిన్నెపిల్ల

కౌముది ప్రొడక్షన్స్‌వారు తమిళంలో విజయవంతంగా సాగిన 'కుమరిప్పెన్' చిత్రాన్ని తెలుగులోకి అనువదిస్తున్నారు. యస్.వి. రంగారావు, జయలలిత, రవిచందర్, నాగేష్, మాధవి, మనోహర్, వి. కె. రామస్వామి ప్రభృతులు నటించారు. మాటలు, పాటలు: అని పెట్టి, దర్శకత్వం: టి. ఆర్. రామన్న.

## సతీ సుమతి

చిన్ని బ్రదర్స్‌వారి "సతీసుమతి" చిత్రం వీనస్ స్టూడియోలో త్వరితగతిని నిర్మించబడుతున్నది. అంజలీదేవి, కాంతారావు, యస్. వి. రంగారావు, రేలంగి, కాంచన, ఎల్. విజయలక్ష్మి, గిరిజ, వాసంతి, సూర్యకాంతం, హరనాథ్, భూపిళ, నాగరాజు పాల్గొంటున్నారు. ఇటీవల శ్రీశైలం, మహానంది మొదలయిన ప్రదేశాలలో రెండు పాటల చిత్రీకరణ జరిపి వచ్చారు. దర్శకుడు: వేదాంతం రాఘవయ్య.

## బి. వి. ఆర్. పిక్చర్సు వారి నూతన సాంఘిక చిత్రం

బి. వి. ఆర్. పిక్చర్స్ వారు త్వరలో నూతన సాంఘిక తెలుగు చిత్రం నూతన నటీనటులతో నిర్మించబోవటానికి భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.

దీనిలో నాగరాజు, సి.హెచ్. కలిగుదాస్, ఎం. రాజగోపాల్, ఆర్. ఎస్. ఎస్. వి. ప్రసాద్, జి. లోకయ్య, కుమారి సరిత, రాజకుమారి, కుమారి వి. లక్ష్మి, కుమారి ఎస్. వి. శకుంతల మొదలగువారు నటిస్తారు.

ఈ చిత్రానికి ఆదిరుద్ర సంగీతం నిర్వహిస్తారు.

నిర్మాతలు : సి. టి. లక్ష్మీబాయి.

శామ్యూల్ బ్రాన్‌స్టన్ తీసిన "రోమన్ సామ్రాజ్యపతనం"లో సోఫియాలో రెన్, స్టిఫెన్ బాయ్డ్

# ** చిత్ర సమీక్షలు **

## పూల్ ఔర్ పత్థర్

ఆరుగురు బాధలు తట్టుకోలేని గ్రహిణులూ దొంగ అవుతాయి. ఇలాంటి కథలు కొన్ని వచ్చినవి గనుక, దొంగతనానికి గ్యాంగ్ కాబట్టి ఆకలి బాధకు కాదు. ఆకలి బాధకు తట్టుకోలేనే మొదటిసారి దొంగతనం చేశాడు పిల్లలకు శాంతి (మీనాకుమారి)తో చెబుతాడు.

దొంగగా, సజ్జనరోలూ అవసరాలు పొద్దుపుతూ గడిచాక్కు కోరక పిల్లలు ఆకలిగా వుండ్లు ఏడిస్తే ఉండదు. "పట్టు పట్టుబడ్డాక చేయు జారుపుడు నామోర ఉపయోగించు వాడ్కొన్నదులేదు. చెడ్డవాడిగా మారినప్పుడు సీటీలు చందాలు, ఆదరణా వాకు దొరుకుతాయి. మంచికి పనియం చెయ్యటానికి ముందుపురని ఈ లోకం మనిషిలో చెడు కనిపించగానే ముందుకు ఒస్తుంది. ఎందుకని శాంతి ? ఇలా ఎందుకు జరగాలి ?" అని అలసు గుండెలు అవిసిపోయేలా అక్రోశిస్తాడు.

షాకా మూర్ఖుడూ, ఎండరాయీ కాదు. దయ్యంలాంటి కోడుకు ప్లేగులో చచ్చిపోకపోతుందా అన్న నమ్మకంతో ఒంటరిగా దిక్కుమాలిన స్థితిలో శాంతిని వదలి ఆమె అత్తా, మామా పరారు చిత్రగిస్తే, షాకా ఆమెను సాకి జీవం పోశాడు. కంటికి రెప్పలా సాకి, ఆఖరికి తన సుటాతోటి, తనపై వెర్రి మమకారం ఉన్న పర్వతకి రీటా (శశికళ) తోటి తగువు తెచ్చుకున్నాడు.

'ఫూల్ ఔర్ పత్థర్' సినిమాలో కొట్టు వచ్చినట్లు కనిపించి, గుండెలు జల్లుమని పించే దృశ్యాలు మూడు వున్నాయి. తప్పతాగి, పొరుగింటి గుమ్మాల జంట సుధార ప్రణయం చూసి ముగ్ధుడై, ఇంటికి వచ్చిన షాకా శాంతిని దూరంనుంచే చూసి నిష్కల్మషంగా నవ్వుకుంటూ వెళ్లిపోవటం ఒకటి. షాకాను బ్రతికించి తనను తీసుకుపోమ్మని ఆక్రోశించిన 'అంథీమా' (శ్రీలాచిట్టేస్)మృతి రెండు. ఆఖరున కోర్టులో 'షాకా నాకు దేవుడు' అని శాంతి మోకాళ్లిన దృశ్యం మూడు.

సినిమాలోని అన్ని పాత్రలూ దాదాపు నిర్దుష్టంగా రూపొందినాయి. కథ బాణ వేగంతో, పకడ్బందీగా సాగిపోతుంది.

చిత్రం ప్రారంభంలో రీటా నృత్యం చుట్టూ పాడిపాట (జిందగీమే ప్యార్‌కార్‌నాసీ ఖ్‌ల్సే), దాని సంగీతం (దమ్) ఉన్న అలు దరుటరోలా అద్భుతంగా వున్నవి.

వెంకటేశ్వరా ఫిల్మ్స్ వారు సమర్పణ చేసిన ఈ సినిమా నిండుపాడ సరస్వతి పిక్చర్ పాలెస్‌లో ప్రదర్శితమవుతున్నది.

— శి వ.

## మా అన్నయ్య

స్వంత చెల్లెలు పైన ప్రేమ వుండటం, ఆమె కోసరం ఏత్యాగమైనా చేయటం, ఎన్ని కష్టాలైనా పడటం—వీటిలో అబ్బురం ఏ ముంటుంది ? అయితే చెల్లెలులాగా చిన్నప్పటినుంచి పెరిగి పెద్దదయిన సుమతి కోసరం 'మా అన్నయ్య' చిత్రంలో సారథి చేసిన త్యాగాన్ని మెచ్చుకోక తప్పదు.

ఇదే అంశాన్ని కథాంశంగా తీసుకొని, విభిన్న పాత్రలను ఈ అంశం చుట్టు పరిభ్రమించే నిర్మాతలు, దర్శకుడు భీంసింగ్ ఈ చిత్రాన్ని చిత్రించారు.

చిత్రంలో ముఖ్య విషయం, గొప్ప విషయం మామూలు ప్రేమ ఘట్టాలు, ప్రేమ సన్నివేశాలూ కోకొల్లలుగా వుండక పోటం, వున్నవి ముచ్చటగా వుండటం, తద్వారా హృదయంగా కథ నడపటం.

ఉన్నంతవరకు 'ప్రేమ' చిత్రీకరణ అవసరమైనంతవరకే వుండి ముచ్చటగావుంది.

నిజం చెప్పుకోవాలంటే కథలో ఎటువంటి ప్రమేయం పెట్టుకోకుండా సారథి స్నేహితుడుగా "ఫ్రెండ్‌షిప్"గా నాగేష్ అతి చక్కటి హృద్యంగమైన హాస్యాన్ని అందించాడు. అతడు కనబడితేనే హాలులో చప్పట్లు నవ్వులూ వినిపించాయి.

తల్లిలేని సారథిని, అతడి తమ్ముడిని కష్టపడి కొడుకుల్లాగా పెంచి, చనిపోతూ తన ఒక్కగానొక్క కూతురు సుమతిని రంగమ్మ సారథికి అప్పచెప్పిపోతుంది. ఆమెను స్వంత చెల్లెలుకంటే మిన్నగా పెంచి, డాక్టరు చేయాలని అవిరళ కృషిచేసి, తత్ఫలితంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొని, చివరకు చెల్లెలి భర్త ప్రయాణం చేస్తున్న రైలుకు ప్రమాదాన్ని తప్పించటంలో ప్రాణాలు అర్పించిన సారథి కథ ఇది.

సారథిగా శివాజీ గణేశన్ ప్రశంసనీయంగా నటించాడు. జిత్తుల నక్క "రావ్ బహదూర్"గా ఎం. ఆర్. చక్కగా కనిపించాడు.

నేటి నిత్య జీవితంలో సమాజంలో కనబడుతున్న అన్యాయాలపై మనిషిపైన పేరుగల్గిన ఎం. ఆర్. రాధ పాత్రి రావ్ బహదూర్, ద్వారా చెప్పించటంలో రచయిత దర్శకుడు సఫలులైయ్యారు.

పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదలయిన ఈ చిత్రం ఇప్పుడు ఆంధ్ర దేశమంతటా ప్రదర్శించబడుతోంది.

— మణ్యం.

## వాసన్ చే 'చంద్రలేఖ' విరాళం

దర్శక—నిర్మాత ఎస్. ఎస్. వాసన్ 1948లో నిర్మించిన "చంద్రలేఖ" చిత్రం ప్రతిష్ఠాత్మక జాతీయ పురాతన చలనచిత్ర భద్రతా శాఖ వారికి విరాళంగా లిచ్చారు.

వాసన్ "చంద్రలేఖ"ను మొదట తమిళంలోను, తర్వాత హిందీలోను తీశారు. అప్పుడు దానికి ఇంగ్లీషు సబ్‌టైటిల్స్ జోడించి, 11 రీళ్లకు నిడివి తగ్గించారు. భారతీయ చలనచిత్ర రంగంలో పెద్ద వ్యయంతో నిర్మించ బడిన మొదటిచిత్రం "చంద్రలేఖ" అని చెప్పాలి.

## అబ్బాస్ కొత్తచిత్రం

కె. ఎ. అబ్బాస్ "బాంబైరాత్ బహోమే" అనే కొత్త చిత్రాన్ని తీస్తున్నారు. ఇందులో జలాల్ ఆఘా, విమల్ ఆహూజా, సురేఖ, పెట్రిఖంబాటాలు నటిస్తున్నారు.

'హమ్‌కిహా జారిహా హైలో' నీనా, హరనాథ్

# హిందీ చిత్ర వార్తలు

కేవల్‌జిత్ ప్రొడక్షన్ వారి "మేరే హమ్‌దమ్ మేరే దోస్త్" చిత్రం కోసం కథా దర్శకుడు సుధేందురాయ్ అద్భుతమైన భవనాన్ని నిర్మించారు.

ఈ చిత్రాన్ని కేవల్ కుమార్ తమ్ముమన్ కలర్‌లో అమర్‌కుమార్ దర్శకత్వాన తీస్తున్నారు. ధర్మేంద్ర, షర్మిలాటాగోర్, ప్రాన్, ముంతాజ్, అచలా సచ్‌దేవ్, సోంప్రకాష్, సంతోష్‌కుమార్, స్నేహలత ప్రభృతులు ఇందులో నటిస్తున్నారు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

## "సహేలి"

ప్రేమకు చావులేదు. అది అజరామరమైనది. కాల దేహత లావా ప్రవాహం వంటిది. అడ్డువచ్చిన ప్రతి వస్తువును అది తన కబంధ హస్తాలలోకి చేర్చుకుంటుంది. అయితే ప్రేమ దేవతకు, కాలదేవతకు పోటీ వచ్చినప్పుడు, ప్రేమ దేవతదే అంతిమ విజయం. ఈ విషయాన్ని నిరూపిస్తూ శ్రీ పిక్చర్స్‌వారు తీసిన "సహేలి" చిత్రం త్వరలో ఇంటర్నేషనల్ పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదలకు సిద్ధంగా వుంది ఇందులో ప్రదీప్‌కుమార్, కల్పన, విజయ చౌధురి, రాజేంద్రనాథ్ మొదలగువారు నటించారు. సంగీతం : కల్యాణ్‌జీ ఆనంద్‌జీ.

## 'సగాయ్' మహిమ

ప్రముఖ హిందీ చిత్ర నిర్మాత ఎన్. డి. లాల్‌నారంగ్ తీసిన కొత్త చిత్రం 'సగాయ్' పేరు బలమో ఏమో కాని అందులో నటించిన ఇద్దరు నటీమణులలో ఒకరికి వివాహం జరిగింది. మరొకరికి నిశ్చయమైనది.

సగాయీ అంటే ప్రధానం. సగాయీ చిత్రం తీస్తుండగా నవీన్ చౌధురికి పెండ్లి అయింది. ఆ చిత్రంలో నాయిక రాజశ్రీకి ప్రధానం జరిగింది. ఈ విషయాన్ని నిర్మాత నారంగ్ ఈ మధ్య తన మిత్రులతో చలోక్తిగా అన్నప్పుడు "దయచేసి విడాకుల సినిమా మాత్రం తీయబోకండి బాబూ" అని మరొక నిర్మాత పక్కి ప్రతిగా చలోక్తి విసిరారు.

"మనసు మందిరం"లో ఒక దృశ్యం

# 'సినిమాల్లో వాస్తవికతకు సెన్సారే ప్రతిబంధకం'

కొంత మంది చిత్రకారా విశేషాలు ఈ మధ్య (సమాజాభివృద్ధికు తలోనేస్త్రీ వారాలు కలసుకొన్నారు. వారా పేరా కలసి ఇష్టాగోష్ఠిగా మాట్లాడుకొంటున్నప్పుడు "మీరు వాస్తవాన్ని ప్రతిబింబించే చిత్రాలను ఎందుకు నిర్మించరు ?" అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

ఈ దేశంలో నిత్యజీవిత సమస్యలతో కూడిన చిత్రాలను తీయడం చాలా కష్టమైన విషయమని ప్రకాశరావు జవాబిచ్చారు.

అందుకు ఆయన ఒక ఉదాహరణను చెప్పారు. "భారత దేశంలోని ప్రముఖ నర్తకీ మణుల జీవితాన్ని గురించి, వారి ప్రేమ వివాహాలను గురించి నాకు చలనచిత్రం తీయాలని వుంది. ఆ దృశ్యాలు తగ్గరకు వచ్చే "బెడ్ సీన్స్"ను గురించి కూడా చిత్రీకరించవలసి ఉంటుంది. ఈ సన్నివేశాలలో చాలా మంది కాంగ్రెస్ వాదులు, రాజకీయ వేత్తలు, నిజ జీవితంలో ప్రభుత్వ అధికారులు, రాజకీయ వేత్తలు విరివిగా పాల్గొనే సంఘ వ్యతిరేక కార్యకలాపాలను, అవినీతి చర్యలను కూడా తీయవలసి ఉంటుంది.

నర్తకీమణులు వారి విలాస మందిరాలలో ప్రదర్శించే నీచమైన దృశ్యాలను, నాటికి తిలకించడానికి వచ్చే ప్రబుద్ధులను గురించి దొంగ బంగారం వర్తకులకు నిలయమైన ఆ విలాస మందిరాలను గురించి, ఆ దొంగ వర్తకులలో కొందరు కాంగ్రెస్ వాదులు కూడా ఉన్నారు కాబట్టి, వారిని గురించి కూడా సినిమాలో ప్రస్తావించ వలసి ఉంటుంది. వీటన్నింటిని కలిసి సినిమా తీశామే అనుకోండి. ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న సెన్సార్ అధికారులు దానిపై అమోద ముద్రలు వేయరు. అందుచేత బుద్ధిగా నిజ జీవితాల జోలికి పోకుండా మామూలు ఫార్ములా ప్రకారం సినిమాలను తీయడం వివేకుల లక్షణం" అన్నారు ఆయన.

ప్రకాశరావు ప్రస్తుతం 'వాసనా' అనే చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు. ఇందులో నాయికి ఒక నర్తకి. అయితే ఆయన "సినీ ఫార్ములా"నే ఇక్కడ నర్తింప జేస్తున్నారు.

ప్రకాశరావుగారి సమాధానం (ఆయన పేర్కొన్న ఉదాహరణలో) విన్న తర్వాత మనకొక సందేహం కలగనచ్చు. 'పన్నీటి వీధులలోని కన్నీటి జల్లుల'ను ఆయన ఉదాహరణగా ఎందుకు ఎన్నుకోలేదూ అని —

—:o:—

## అఫ్ఘనిస్తాన్‌లో హేమంతకుమార్

ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు హేమంత్‌కుమార్, ఆయన భార్య బేలా ముఖర్జీలు అఫ్ఘన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 21వ తేదీన అఫ్ఘనిస్తాన్‌వెళ్లారు. అక్కడ వారు సంగీత కచ్చేరీలు జరిపారు.

ఇది ఇలా ఉండగా హేమంత్‌కుమార్ గీతాంజలి సతాకం క్రింద నిర్మిస్తున్న "దీవీ అవుర్ నుకర్" చిత్రం పూర్తి కావచ్చింది. ఇందులో బిశ్వజిత్, కల్పన, మహమూద్, షబ్నం ప్రభృతులు నటిస్తున్నారు.

## కొత్త నృత్యదర్శకురాలు

ప్రముఖ కథా నర్తకి రాణి, ఇప్పుడు సినిమా రంగంలో నృత్య దర్శకురాలు అయింది. సరోజ అనే బోరస్ డ్యాన్సర్‌తో కలసి ఆమె ఇప్పుడు నాలుగు మరాటీ చిత్రాలకు పని చేస్తున్నది.

## మంతలు - విశేషాలు

లండన్ ఫిల్మ్స్‌వారు తీస్తున్న "అంజాన్ ప్రకోయూ" చిత్రంలో ప్రాదుపాములతో ఒక సన్నివేశాన్ని ఇటీవల చిత్రీకరించవలసి వచ్చింది. ఆ పాములను మంచు రాకేష్ పట్టుకుని హీరో హీరోయిన్లకు ఉపయోగించిన పెట్టెలో వుంచింది. పాములను పట్టుకోడానికి రాకేష్ ఎంతో భయపడిపోయాడు. అతడి వదంతా పణికి వస్తుంది. అప్పుడు పాముల మంత్రగాడు మనోహరుడి పాములను పట్టుకుని దాని నోటిని దారంతో కుట్టివేసాడు.

హీరో హీరోయిన్‌కుకూడా పాములను పట్టుకోవడమంటే భయమేసింది. అయినా తప్పలేదు. రాకేష్ పాములను పట్టుకుని హీరోయిన్లకు తీసుకుని వెళ్లబోయాడు. డైరెక్టర్ బాబూభాయ్‌మిస్త్రీ టేక్ అన్నారు. లైట్లు వెలగాయి. సెట్టంతా కాంతివంతమైంది. అంతలో లైటింగ్‌ను చూసేసరికి అప్పటివరకు బుసలు కొట్టిన పాము నీరు కారిపోయింది. హీరోయిన్ చేతిలో అది తాడులా వారిపోయింది. పాము దగ్గరులు ఆ పామునేత పనిచేయించడానికిఎంతో కష్టపడ్డారు. రీటేక్ షాట్‌నే తీశారు. ఇంతలో ఇంకో విచిత్రం జరిగింది. పాము హీరోయిన్ చేతిలోనుంచి జారిపడి షూటింగ్‌ను చూస్తున్న ఆతిథులపైకి వేగంగా పరుగెత్తింది. దానితో స్త్రీలు పిల్లలు గుర్రుగా ఒకేసారి దిక్కులు పారిపోయారు. (పాము చివరకు దొరికింది.)

## ఉత్తమకుమార్ నాట్యం

అవర్ మూవీస్ వారి "టోటీసీ ముల ఖత్" హిందీ చిత్రంలో బెంగాలీ నటుడు ఉత్తమకుమార్ పాశ్చాత్య నృత్యాన్ని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని అలీసర్కార్ దర్శకత్వంలో ఉత్తమకుమార్ స్వయంగా నిర్మిస్తున్నారు. వైజయంతిమాల ఇందులో నాయకి పాత్రను ధరిస్తున్నది.


మీ వ్యక్తిగత అవసర ప్రయాణములకు

టూరిస్ట్‌కార్ — రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

Dial : 30171 — Ext. 28 (ఆఫీసు పని వేళలలో)
30172 — ఆఫీసు పని వేళల తరువాత

— అద్దె రేట్లు —

3 టూరిస్టు కార్లకు { మైలు ఒక్కింటికి 50 పైసలు. ఒక రోజుకు ఒక కారు వాడకమునకు కనీస ఛార్జి రు.50.

3 సిటీటూరిస్టు కార్లకు { మైలు ఒక్కింటికి 50 పైసలు. మధ్య ఆలస్యములకు ప్రతి 5 నిముషములకు 13 పైసలు. ప్రతి పార్టీకు 13 పైసలు లెక్కన ఛార్జీలు. గారేజునుండి గారేజికి ఛార్జీలు వసూలుచేయబడును.



5½ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం - 1978

విడుదల విలువ రు. 98.00 శాతం

1966 సెప్టెంబరు 12 తేదీ ప్రారంభించబడును.

పనూళ్లు సుమారుగా రు. 7.50 కోట్లకు చేరడంతోనే, ప్రత్యేకముగా తెలియపరచకుండానే, యీ ఋణ సేకరణ నిలిపివేయబడుతుంది. ఎట్టి పరిస్థితులలోనూ 1966 సెప్టెంబరు 17వ తేదీ తరువాత యీ ఋణ సేకరణ కొనసాగదు.

(ఎ) బెంగుళూరు, బొంబాయి (పోర్టు మరియు బైకుల్లా), కలకత్తా, కాన్పూరు, మద్రాసు, నాగపూరు, కొత్తఢిల్లీలలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలోనూ.

(బి) పాట్నాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోనూ

(సి) ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ట్రెజరీ పనులను నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరు బ్రాంచిలలోనూ, (డి) ఆంధ్రప్రదేశ్‌లో పైన (సి) అంశములో పేర్కొన్న బ్రాంచీలు నడిపేయని చోట్లగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోనూ, (ఇ) ఆంధ్రప్రదేశ్‌లో పైన (సి), (డి) అంశములో పేర్కొన్న బ్రాంచీలు లేని చోట్లగల ప్రభుత్వ ట్రెజరీలలోనూ, సబ్—ట్రెజరీలలోనూ, దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పైన పేర్కొన్న ఏ ట్రెజరీ నుండి గాని, సబ్ ట్రెజరీ నుండి గాని, బ్రాంచీలనుండి గాని కార్యాలయాల నుండిగాని, పూర్తి వివరాలు పొందగలమ్మని.



చందాదారులకు మనవి

మీరు పంపు మనియార్డర్లు మాకు చేరుటకు వారము రోజులు పైన కావచ్చును కాన దయచేసి మీచందా గడువు తీరకముందే సొమ్ము మాకుఅందునట్లుపంపకోరుచున్నాము.

ఉత్తరము వ్రాయునపుడును, చందా సొమ్ము పంపునపుడును చందా నెంబరును తప్పక తెలపకోరెదము చందా వివరములు ఈ క్రింద వివరించినాము.

దినపత్రిక

| | సాధారణం | రిజిస్టర్డ్ |
|---|---|---|
| | రూ. పై | రూ. పై |
| ఒక సంవత్సరం | 38_00 | 46_00 |
| ఆరు మాసాలు | 19_00 | 23_00 |
| మూడు మాసాలు | 9_50 | 11_50 |
| ఒక మాసం | 3_25 | 3_85 |

ఆంధ్రసచిత్ర వార పత్రిక

| | | |
|---|---|---|
| ఒక సంవత్సరం | 18_20 | 19_25 |
| ఆరు మాసాలు | 9_10 | 9_62 |
| మూడు మాసాలు | 4_55 | 4_80 |

గాంధీనగర్, విజయవాడ 3 } మేనేజర్, ఆంధ్రపత్రిక

"మహాపతి అరుంధతి"లో (రంభ) గీతాంజలి

# భారతీయ నిర్మాతలతో చర్చలు: "సింహళం రేడియో" సంసిద్ధత

హిందీ పాటలకు భారతీయ చలనచిత్ర నిర్మాతలకు రాయల్టీని చెల్లించేవిషయంలో అనుచిత వైఖరిని అవలంబించిన సింహళం రేడియో అధికారులు ఇప్పుడు తమ మనస్సు మార్చుకొన్నారు. భారతీయ నిర్మాతలతో తగాదా పెట్టుకోవడం వల్ల తమ లాభాయం ఎంతగానో తగ్గిపోయినదన్న విషయాన్ని వారు ఎట్టకేలకు గుర్తించారు.

సింహళం రేడియో సమాచార శాఖ డైరెక్టర్ జనరల్ ఎస్. డి. జయవీర ఈ విషయ భారతీయ చలనచిత్ర నిర్మాతల సంఘం అధ్యక్షుడు జి. పి. సిప్పీకి ఒక లేఖను వ్రాస్తూ రాయల్టీ సమస్యను పరిష్కరించుకొనేందుకు చర్చలు జరపడానికిగాను సింహళం రావలసిందిగా కోరారు. భారతీయ చలనచిత్ర నిర్మాతల సంఘంలో సామరస్యపూర్వకంగా వ్యవహరించి రావడానికి తాను సిద్ధంగా ఉన్నానని అయన తెలిపారు.

## సాంస్కృతిక వ్యవహారాల శాఖ ; సునీల్ దత్ సూచన

సునీల్‌దత్ అధ్యక్షతన బొంబాయిలో నిర్వాహకులు నేయబడిన "అంతర్జాతీయ సాంస్కృతిక సంబంధాల సంస్థ"కు మహారాష్ట్ర గవర్నర్ శ్రీ వెరియన్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో సునీల్‌దత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని సూచించారు.

## బెంగాలీ నటి

లోలితా చటర్జీ అనే బెంగాలీ నటి కూడా హిందీ చిత్రసీమలో ప్రవేశించింది. బిమల్ ఎత్రా వారి "స్ట్రీట్ సింగర్ 114" చిత్రంలో హీరోజాన్‌తో కలసి ఆమె నటిస్తుంది.

## గాయని కావాలనుకొంటే...

బొంబాయి సోఫియా కళాశాల పట్టభద్రురాలు విమీకి మంచి కంఠం ఉంది. చక్కగా పాడుతుంది. సినిమాలలో పాడాలనుకొన్నది. కాని దురదృష్టవశాత్తు ఈ నాడు నటి అయి కూర్చుంది.

విమి ఒక రోజున కలకత్తా నుంచి బొంబాయికి విమానంలో వస్తుండగా లోటి ప్రయాణికుడు ఒకరు వచ్చి విమి ఆటోగ్రాఫ్ కావాలన్నారు. దానితో పూరుకోకుండా మీరు ఎన్ని చిత్రాలలో నటించారని కూడా ప్రశ్నించాడు. విమి ఆశ్చర్య పోయింది. తాను అంత నరకు సినిమాలను చూడడమే కాని వాటిలో నటించలేదుకదా ఎన్ని చిత్రాలలో నటించాను. అని అడుగుతాడేమిటి అనుకొంది. ఆ అర్థాత తిరిగి కూర్చొని ఆలోచించగా నటికి కావలసిన లక్షణాలు తనలో ఉండి ఉంటాయన్న అభిప్రాయం కల్గింది.

మరి కొన్ని లోటులకు సంగీత దర్శకుడు లవి ఏర్పాటు చేసిన విందుకు విమి హాజరయ్యింది. ప్రముఖ నిర్మాత బి. ఆర్. చోప్రా అతను చూశాడు. మరికొన్ని నిముషాలలోనే అతడు తన కొత్త చిత్రంలో నాయికగా బుక్ చేశాడు. ఈ చిత్రంలో సునీల్‌దత్, రాజకుమార్ ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నారు.

## థ్రిల్లర్ సినిమా

రేలు రచయిత శైలేంద్ర తీసిన "థ్రిల్లర్ కనమ్" చిత్రం సెన్సారయింది. ఫనీ మజుందార్ రేలు కథ ఆధారంగా నిర్మించిన ఈ చిత్రంలో రా కపూర్, సాధనా శెట్టీన్, ప్రధాన పాత్రలను పోషించారు. శంకర్ జైకిషన్‌లు సంగీతాన్ని సమకూర్చారు.

"పిడుగు రాముడు" చిత్రంలో రాజశ్రీ రామారావు

"నవ్వులు - పువ్వులు"లో ఒక సన్నివేశం

శ్రీ గుండివరం
వీరాంజనేయస్వామి సమాని

యూనివర్శల్ భారతదేశము చూచి అనుకుంటే రవన నెం. 2 తెలుగులో గొప్ప సాంఘీక సినిమాకథ మాటలు పాటలలో అతిమధురముగా తయారైనది, సంభ్రమాశ్చర్యాలను కలిగించె మాటలు, నవభారతానవినేలనందవుల్లాసములో డైలు మరపించె బ్రహ్మాండమైన ఆరు పాటలు క్రొత్త మోడల్‌లో తయారైనవి. యింత విచిత్రమైన కథ భారతదేశంలో యింతవరకు వెలువడలేదు. కథకు మంచి యింపైన పేరుపెట్టి డైనమైటుగా తయారైనది. కథకుతగ్గ మాటలు, మాటలకు తగ్గ పాటలతో కూర్పు జరిగినది. శతదినోత్సవాలు జరుపుకున్న సినిమా కథలకన్నమిన్నయనిఅనిపించుకోగలదు. ప్రఖ్యాతిగాంచిన నిర్మాతలు, డైరెక్టర్‌లు అందరు ఈ అవకాశాన్నిచూచి ఆనందించి మాతో సంప్రదించవచ్చును. హిందీ, అరవం, కన్నడంలో కూడా రాబోలు తయారైనవి.

రచయిత మాడా రామయ్య.

వివరములకు : మాడా వెంకటప్పయ్య సన్ మెయిన్‌రోడ్, గుంటూరు

# పెకింగ్ నుంచి రెడ్‌గార్డులకు ఉద్వాసన: విలాస జీవితం గడుపుతూవున్నట్లు ఆరోపణ

ప్రాగ్, సెప్టెంబర్ 7: శనివారంలోగా పెకింగ్‌ను వదలిపెటి పోవలసిందని రెడ్‌గార్డులకు ఉత్తర్వు జారీచేయబడినట్లు జెకోస్లోవేకియా వార్తాసంస్థ తెల్పుతున్నది.

ఈ రెడ్ గార్డులలో చాలామంది, ముఖ్యంగా గ్రామ ప్రాంతాలనుంచి వచ్చిన కొన్నిలక్షలమంది పెకింగ్‌కువచ్చి మావోసే టుంగ్ గ్రంథాలను అధ్యయనం చెయ్యడం మాని, విలాస జీవితాన్ని అనుభవిస్తున్నట్లు అధికారులు ఆరోపిస్తున్నారని ఈ వార్తా సంస్థ పెకింగ్ విలేఖరి వ్రాస్తున్నాడు.

చైనాలో "సాంస్కృతిక విప్లవం" కొనసాగించేందుకుగాను రెడ్‌గార్డ్‌లలో చేరిన విద్యార్థులలో సంఘర్షణలు చాలా మంచి వున్నాయని, ఇప్పుడు చైనా జాతీయ దినోత్సవం సందర్భంగా కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు చాలా మంది పెకింగ్‌కు వస్తారు గనుక, వారిని వీరివలన ఎటువంటి ప్రమాదము వాటిల్లకుండా చూచే నిమిత్తం పెకింగ్‌నుంచి ఈ రెడ్‌గార్డులను వెళ్లగొడుతున్నారని తెలుస్తున్నది.

## ఇంకో మంత్రిపై పోస్టర్ల దాడి

ఇది ఇట్లా వుండగా చైనా ఆరోగ్య మంత్రి శ్రీ లీన్ షేక్ మంగ్‌ను విమర్శిస్తూ పెకింగ్‌లో రెడ్‌గార్డ్ పోస్టర్లు అతికించబడినాయి. 1955 నుంచి శ్రీ చీన్ ఈ పదవిలో వున్నారు. పూర్వం సైన్యంలో పని చేశారు. అనేకసార్లు ఆయా ప్రతినిధి వర్గంలో ఇతర దేశాలను వెళ్లి వచ్చారు. 1965 లో చైనా రెడ్‌క్రాస్ సంఘం అధ్యక్షులుగా నియమితులైనారు.

ఇదే విధంగా కామ్రేడ్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం ప్రథమ కార్యదర్శి శ్రీ వాంగ్‌హెంగ్‌పై గూడా రెడ్‌గార్డ్ సోల్జర్లు విమర్శ ఆరంభం అయింది. 1961 నుంచి శ్రీ హెంగ్ ఈ పదవిలో వున్నారు. ఈ కేంద్ర సంఘంలో సభికి మారినవాళ్లను చాలాకాలంగా ఆయన సహిస్తున్నారన్నది ఇప్పుడు ఆరోపణ.

ఆ పదవిలో ఆయన ఇంకా వున్నదీ, లేనిదీ తెలియ రావడంలేదు.

## పాలకొల్లులో పాలసప్లయిబంద్

పాలకొల్లు, సెప్టెంబర్ 7: ఆంధ్రప్రదేశ్ పాలు, పెరుగు ఉత్పత్తి సరఫరా వర్తకులజీతాలసవరింపాలకొల్లు పాలసరఫరా సంఘం మొన్న ప్రభుత్వమువారు పాలవర్తకులపై ఆహార కల్తీ పేరుతో అన్యాయమైన కేసులు, శిక్షలువిధించుచున్నందుకునిరసనగాపాలు పెరుగు సప్లయి పూర్తిగా ఆపుజేసిరి, కాఫీ హోటల్సు కూడా పాల సప్లయి వర్తకులకు సానుభూతిగా పూర్తిగా కట్టివేశారు.



కాళహస్తిలో పంచమ ఆగమ శిల్ప వ్యాస భారత కళా సదస్సు జరుగుతున్న నటరాజ రంగస్థల మంటప దృశ్యం : ఒకప్పుడు యజ్ఞ, యాగ, సదస్సులకు వాటికగా వెలుగొందిన పురాతన మంటపాలామ ప్రదేశమిది.



సదస్సు ముఖ్య కార్యకర్తలు శ్రీ పి. మాధవరావు (మున్సిపల్ చైర్మన్), కాళహస్తి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ నాగిరెడ్డి, దేవాలయ ముఖ్య అర్చకులు శ్రీ పరశురామ గురుకులు మున్నగువారితో కార్యక్రమం గురించి చిన్నస్వాములు— శ్రీ జయేంద్ర సరస్వతీస్వాములు చర్చిస్తున్నప్పటి ఫొటో.

# 'వ్యక్తి గౌరవానికి భంగకరంగా అధికార దుర్వినియోగం తగదు'

## కలకత్తా కంపెనీ వ్యవహారంపై ప్రభుత్వ క్షమాపణకు ఆర్థికమంత్రి సమర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: కలకత్తాకు చెందిన దిగ్నమ్ కంపెనీ సీనియర్ వాటాదారుడు శ్రీ బి పి రే గృహాన్ని సోదాచేసిన అధికారులు క్షమాపణ చెప్పిన విషయమై, న్యాయశాస్త్రరీత్యా తాము జోక్యం చేసుకోనవసరంలేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురి నిన్న లోక్‌సభలో వక్కాణించారు.

ఏదైనా సంస్థను సోదా చేసినప్పుడు చట్ట విరుద్ధమైన చర్యకు సంబంధించిన పత్రాలేవీ లభించని పక్షంలో విచారణ తెలుపుతూ ఆ సంస్థకు లేఖలు పంపిన సంఘటనలు తన మంత్రిత్వ శాఖలో కూడా లోగడ చాలా సార్లు సంభవించినవని ఆయన చెప్పారు.

దిగ్నమ్ కంపెనీ వ్యవహారంపై ఈ నెల ఒకటవ తేదీన లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానంగా ఆర్థిక మంత్రి నిన్న నాలుగు పుటలు సమాధానం గల ప్రకటన చేశారు.

మరికొన్ని ప్రశ్నలకు కూడా ఆయన సమాధానాలు చెప్పారు.

శ్రీ చౌధురి పై ప్రకటన చేయడానికి ముందు శ్రీ మధులిమాయే, మరి కొందరు ప్రతిపక్ష సభ్యులు ఆర్థిక మంత్రి ప్రకటనపై ప్రశ్నలు వేసే హక్కు కలదని గట్టిగా వాదించారు.

372వ నిబంధన ప్రకారం ఆర్థిక మంత్రిచే ప్రకటన చేయబడుతున్నదని, తిరిగి ప్రశ్నలు వేయడానికి ఈ ప్రకటన ఉద్దేశించి లేదని ఉపసభాపతి శ్రీ కృష్ణమూర్తిరావు రూలింగు ఇచ్చి, వివరాలు అడిగి తెలుసుకొనేందుకు సభ్యులకు అనుమతి ఇచ్చారు.

దిగ్నమ్ కంపెనికి తన కార్యదర్శి గత మార్చి అయిదవ తేదీన వ్రాసిన లేఖను ఆర్థిక మంత్రిసభ ముందుంచారు.

కంపెనీ వ్యవహారాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని పరిశీలించిన తర్వాత, శ్రీ బి. పి. రే గృహాన్ని సోదా చేయగా చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించిన పత్రాలేవీ లభించనందున, విచారించదగిన విషయమైనప్పటికీ, సోదా చేయడం చట్టవిరుద్ధం, అసంగతం కాదని ఆయన వక్కాణించారు.

ఆర్థిక మంత్రి ఇంకా యిలా పేర్కొన్నారు: "దిగ్నమ్ కంపెనీ వ్యవహారాలపై దర్యాప్తు కొనసాగ వలసిందేనని నేను నిర్ధారణకు వచ్చాను. ఈ ప్రచారమే నా కార్యదర్శి మార్చి అయిదవ తేదీన ఆ కంపెనీకి లేఖ వ్రాయడం జరిగింది."

తన కార్యదర్శి వ్రాసినట్లుగా శ్రీ మధులిమాయే పేర్కొంటూ ఈ నెల ఒకటవ తేదీన ఒక లేఖను సభవారి ముందుంచారని, ఈ లేఖలోని అంశాలు దిగ్నమ్ కంపెనికి సంబంధించినవి కావని, అందుచేత అది సభవారిని పెడత్రోవ పట్టించేదిగా ఉన్నదని ఆర్థిక మంత్రి తెలిపారు.

నిజానికి ఆ లేఖ కెమిస్ట్రీ, ఇన్సూరెన్సు శాఖ కార్యదర్శి రికార్డు చేసిన లేఖనుసరించి ఉంది, అది గత ఫిబ్రవరి 24వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విభాగంలో ఒక అధికారికి వ్రాయబడిందని ఆయన వివరించారు.

ప్రభుత్వ శాఖకు సంబంధించిన పత్రం బయట వ్యక్తి చేతిలోకి ఎలా వచ్చిందో తాను పూహించలేకుండా ఉన్నానని, తన కార్యదర్శి మాత్రం తనతో చర్చించిన తర్వాత లేఖ వ్రాయడం జరిగిందని, మధులిమాయే పేర్కొన్న లేఖ చర్యకు ముందు వ్రాయబడినది కాగా, తన కార్యదర్శి, కంపెనీపై చర్య తీసుకున్న తర్వాత లేఖ వ్రాశారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

న్యాయశాస్త్ర రీత్యా దఖలు పడే అధికారాలకు, పరిపాలనా సంబంధమైన అధికారాలకు మధ్య వ్యత్యాసం కలదని, అందుచేత సోదా చేయడం, పత్రాలు మొదలైన వాటిని స్వాధీన పరచుకొనడం న్యాయ శాఖకు సంబంధించినవి కావని, పరిపాలనా నిర్వహణ శాఖలకు సంబంధించినవని, కాబట్టి కార్య నిర్వహణాధికారులు తగు జాగ్రత్తలతో వ్యవహరించడం ముఖ్య కర్తవ్యమని, పరిపాలన సంబంధమైన అధికారాలు వినియోగింపబడే తీరుపై పార్లమెంటుకు, పౌరులకు మంత్రులు బాధ్యులని శ్రీ చౌధురి చెప్పారు.

పైకారణాల రీత్యా ఇట్టి అధికారాలుఅమలు సమయే అధికారులపై పర్యవేక్షణ కలిగివుండే నిమిత్తం మంత్రులకు తగు అధికారం ఉండాలని ఈ విషయంలో సభవారు తనతో ఏకీభవించ గలరని ఆశిస్తున్నానన్నారు.

దర్యాప్తు చేసే అధికారులపై పర్యవేక్షణ చేసే హక్కు మంత్రికి ఉండరాదని వాదించడం సరికాదని, ప్రభుత్వంలోని ఏ శాఖ అధికారులకు విస్తృతమైన అధికారాలు ఇవ్వడం సముచితం కాదని తాను గట్టిగా చెప్పదలచానన్నారు. ఇట్టి విషయాలలో మంత్రుల అదుపు, పర్యవేక్షణ ఉండి తీరాలని, లోగడ పెక్కు సందర్భాలలో ఇటువంటి సంఘటనలు జరిగాయని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

అధికారుల చర్యలు మితిమీరి, వ్యక్తుల గౌరవానికి భంగం కలిగినప్పుడు ప్రభుత్వం తరపున విచారం వ్యక్త పరచడంలో తప్పు లేదన్నారు.

మార్చి అయిదవ తేదీన తన కార్యదర్శి దిగ్నమ్ కంపెనికి వ్రాసిన లేఖను సభవారి ముందుంచారు. కంపెనీ వ్యవహారాలపై దర్యాప్తు కొనసాగుతున్నదని శ్రీ చౌధురి ప్రకటించారు.

ఆర్థిక మంత్రి తన ప్రకటన చదవడానికి లేవగానే, శ్రీ మధులిమాయే లేచి, శ్రీ ఆర్. పి. దత్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్‌కు లేఖ వ్రాసిన సమయానికి, ఆర్థిక మంత్రి దిగ్నమ్ కంపెనీలో పట్టుబడిన పత్రాలను పరిశీలించలేదని, అందుచేత స్వాధీనమైన పత్రాలు సోదాను సమర్థించేవిగా లేవని అయన నిర్ధారణకు ఎలా వచ్చారని ప్రశ్నించారు.

తగినంతగా న్యాయశాస్త్ర పరిజ్ఞానం లేకుండా మంత్రిగారు నిర్ణయాలు రాదగునా అని కూడా ఆయన ప్రశ్నించారు.

"న్యాయశాస్త్ర రీత్యా అభిప్రాయం చెప్పమని సభ్యుడు కోరుతున్నారు. నేడు నిరాకరిస్తున్నాను' అని శ్రీ చౌధురి చెప్పగానే సభలో గందరగోళం చెలరేగింది. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.










Printe and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press. Gandhi N gar, Vi ayawad -3. Editor : S. Sambhu Prasad, Phone : Vijayawada 5667, 5226.